Visit **Dwarkadheeshvastu.com** For

**FREE** Vastu Consultancy, Music, Epics, Devotional Videos
Educational Books, Educational Videos, Wallpapers

**** 

All Music is also available in **CD** format. **CD Cover** can also be print with your Firm Name

****

We also provide this whole Music and Data in **PENDRIVE** and **EXTERNAL HARD DISK.**

Contact : Ankit Mishra ( +91-8010381364, dwarkadheeshvastu@gmail.com )

# Geeta-Mahatmya-Telugu

# ప్రకాశకుల మనవి

ప్రియ పాఠకులారా!

సాక్షాత్తుగా విష్ణుస్వరూపుడేయైన వేదవ్యాసమహర్షి శ్రీమహాభారత - ఇతిహాసాన్ని రచించాడు. ఇది 'పంచమవేదం'గా ప్రసిద్ధమైంది. వ్యాసభారతంలో 700 శ్లోకాలతో విరాజిల్లుతున్న అనర్ఘరత్నం 'శ్రీమద్భగవద్గీత'. కురుక్షేత్ర సంగ్రామ - ఆరంభంలో శ్రీకృష్ణుడు అర్జునునకు చేసిన ఉపదేశమే ఈ భగవద్గీత. ఇది 18 అధ్యాయాలలో ఉన్నది. ప్రతి అధ్యాయానికీ ఒక పేరున్నది. ప్రతి అధ్యాయానికీ దివ్యమహాత్మ్య ఉన్నది. పద్మపురాణంలోని ఉత్తర ఖండంలో 18 అధ్యాయాల మాహాత్మ్యాలనూ 18 కథలలో బోధించాడు వ్యాసుడు. భగవద్గీతలోని ఒక అధ్యాయమైనా, లేక ఒక్క శ్లోకమైనా, లేక అందులో సగమైనా, ఒక్క పాదమైనా భక్తిశ్రద్ధలతో పఠిస్తే చాలు మోక్షం కరతలామలకం.

గీతలోని ప్రతి అధ్యాయానికీ ఉన్న మాహాత్మ్యాన్ని పద్మపురాణంలో పరమశివుడు పార్వతీదేవికి కథల రూపంలో తెల్పియున్నాడు.

మోక్షం అందరికీ కావాలి. సాధన చేసే విధానాన్ని మాత్రమే లోకానికి తెలియచెప్పాలి. ఈ కలియుగంలో భగవన్నామ స్మరణ మాత్రమే మోక్షాన్ని ప్రసాదిస్తుంది. "నామస్మరణాదన్యోపాయం నహి పశ్యామో భవతరణే" అన్నారు ఆదిశంకరులు. భక్తి, జ్ఞాన, వైరాగ్యాదుల ద్వారా మోక్షాన్ని పొందవచ్చునని 'భగవద్గీత'లో స్పష్టంగా ప్రకటింపబడింది. ప్రస్తుత సమాజానికి ఆధ్యాత్మిక చింతనము చాలా అవసరం. కేవలం ఆధ్యాత్మిక చింతనతో పాఠకులను భక్తిమార్గంలోకి మళ్లించడానికి పుస్తకాలు ఎంతో తోడ్పడతాయి. అందుకోసం 'భగవద్గీత'. విషయాలు బహురూపాలలో హిందీలో ప్రకటింపబడ్డాయి. ప్రస్తుతం ఆ హిందీ రచనలు వివిధ భారతీయ భాషలలోనికి అనువాదం చేయిస్తున్నాము. ఆ ప్రయత్నంలో భాగంగానే "గీతామాహాత్మ్య కథలు" అనే గ్రంథం తెలుగులో అనువదింపబడుతున్నది.

ఈ కథలను పెద్దలు చదివి, పిల్లలకు బోధించాలి. భక్తిరసస్ఫోరకములైన ఈ కథలు చిన్నారులను మంచి మార్గానికి మళ్లిస్తాయి. భావిభారత పౌరులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రస్తుత తరానిది. దీనికి తెలుగు అనువాదంలో తోడ్పడిన శ్రీ దశిక కృష్ణమోహన్, M.A. గారికి మా కృతజ్ఞతలు.

ఇట్లు
ప్రకాశకులు

---

# విషయసూచిక


| I. శ్రీమద్భగవద్గీత | | పుట |
|---|---|---|
| 1వ అధ్యాయం [అర్జున విషాద యోగం] మాహాత్మ్యము | ... | 1 |
| 2వ అధ్యాయం [సాంఖ్యయోగం] మాహాత్మ్యము | ... | 12 |
| 3వ అధ్యాయం [కర్మయోగం] మాహాత్మ్యము | ... | 24 |
| 4వ అధ్యాయం [జ్ఞానకర్మసన్న్యాసయోగం] మాహాత్మ్యము | ... | 33 |
| 5వ అధ్యాయం [కర్మసన్న్యాస యోగం] మాహాత్మ్యము | ... | 41 |
| 6వ అధ్యాయం [ఆత్మసంయమ(ధ్యాన)యోగం] మాహాత్మ్యము | ... | 47 |
| 7వ అధ్యాయం [జ్ఞానవిజ్ఞానయోగం] మాహాత్మ్యము | ... | 57 |
| 8వ అధ్యాయం [అక్షరబ్రహ్మయోగం] మాహాత్మ్యము | ... | 63 |
| 9వ అధ్యాయం [రాజవిద్యారాజగుహ్యయోగం] మాహాత్మ్యము | ... | 69 |
| 10వ అధ్యాయం [విభూతియోగం] మాహాత్మ్యము | ... | 76 |
| 11వ అధ్యాయం [విశ్వరూపదర్శనయోగం] మాహాత్మ్యము | ... | 86 |
| 12వ అధ్యాయం [భక్తియోగం] మాహాత్మ్యము | ... | 103 |
| 13వ అధ్యాయం [క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగం] మాహాత్మ్యము | ... | 110 |
| 14వ అధ్యాయం [గుణత్రయవిభాగయోగం] మాహాత్మ్యము | ... | 117 |
| 15వ అధ్యాయం [పురుషోత్తమయోగం] మాహాత్మ్యము | ... | 122 |
| 16వ అధ్యాయం [దైవాసురసంపద్విభాగయోగం] మాహాత్మ్యము | ... | 127 |
| 17వ అధ్యాయం [శ్రద్ధాత్రయవిభాగయోగం] మాహాత్మ్యము | ... | 132 |
| 18వ అధ్యాయం [మోక్షసన్న్యాసయోగం] మాహాత్మ్యము | ... | 138 |

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

# I. గీతా మాహాత్మ్య కథలు

## శ్రీమద్భగవద్గీత-ప్రథమాధ్యాయ మాహాత్మ్యము

కైలాసంలో ఒకప్పుడు పార్వతీపరమేశ్వరులు సరససంభాషణాలు సాగిస్తున్నారు. పరమశివుడు ఆమెకెన్నో పౌరాణికగాథలు వివరిస్తున్నాడు. అవి విని "మహాదేవ! మీరు సమస్తవిషయాలు, అన్నితత్త్వాలు తెలిసినవారు కదా! మీదయ వలన నేను ఇంతవరకు అనేక విధాలయిన, విష్ణుసంబంధములైన ధర్మాలను గూర్చి తెలుసుకొన్నాను. ఆ ధర్మాలకు సమస్త లోకాలను ఉద్ధరించే శక్తి ఉన్నది. దేవేశ! భగవద్గీత యొక్క మాహాత్మ్యం కూడ మీకు తెలియును కదా! భగవద్గీతను వింటేనే చాలు, ఆ శ్రీహరి యందు అనంతమైన భక్తి ఏర్పడును కదా! అట్టి శక్తిగల ఆ భగవద్గీత యొక్క మాహాత్మ్యాన్ని నాకు వివరించి చెప్పండి" అని కోరింది.

మహాదేవుడు సంతోషించాడు. "పార్వతీ! ఆ శ్రీమహావిష్ణువు యొక్క రూపం చాల మనోహరమయినది. అవిసెపువ్వు వలె శ్యామలవర్ణంగా ఉంటుంది. ఆయనకు వాహనం గరుత్మంతుడు ఆయన మహిమలు అనంతాలు. ఆయన శేషపాన్పుపై పవళించి ఉంటాడు. అట్టి శ్రీమహావిష్ణువును అందరూ ఎప్పుడూ ఉపాసించాలి. ఒకనాటిమాట. 'ముర' అనే రాక్షసుని సంహరించుటచేత శ్రీమహావిష్ణువును మురారి, మురాంతకుడు అంటారు. ఆయన శేషపాన్పుపై సుఖాసీనుడై యున్న సమయంలో లక్ష్మీదేవి ఆయనవైపు ప్రసన్నంగా చూస్తూ "నాథా! మీరే సమస్త ప్రపంచాన్ని పరిపాలిస్తూ కూడ, ఐశ్వర్యం పట్ల ఉదాసీనభావం వహించి, ఈ క్షీరసాగరంలో శేషపాన్పుపై పవళిస్తున్నారే! దీనికి కారణమేమిటి?" అని ప్రశ్నించింది.

అప్పుడాయన అంటున్నాడు. "ఓ లక్ష్మీ! నేను నిజానికి శేషపాన్పుపై నిద్రపోవడం లేదు. తత్త్వాన్ని అనుసరించే అంతర్దృష్టి ద్వారా నాలోని మాహేశ్వర తేజస్సును సాక్షాత్కరింప చేసుకొంటున్నాను. దేవి! ఈ తేజస్సునే యోగిపుంగవులు కుశాగ్రబుద్ధితో తమ మనసులోనే దర్శిస్తూ ఉంటారు. ఈ తేజః ప్రభావం చేతనే మీమాంసాశాస్త్రజ్ఞులు వేదాల సారాంశాన్ని, తత్త్వాన్ని తెలుసుకొని గల్గుతున్నారు. ఆ మాహేశ్వర తేజానికి వార్ధక్యం లేదు. అది మిక్కిలి ప్రకాశమానం. దానికి రోగశోకాలు లేవు. అద్యది అఖండానందపు మూలం. అది నిష్కామం; అద్వైతం. ఈ జగత్తు యొక్క జీవనమంతా ఆ తేజస్సుయొక్క అధీనంలోనే ఉంటుంది; అలాంటి దివ్యతేజస్సును నేను అంతర్దృష్టితో దర్శిస్తున్నాను. ఆ అనుభవానందం పొందుతున్నాను. లక్ష్మీ! నేను నిద్రపోతున్నట్లుగా కనిపించడానికి ఇదే కారణం."

ఈ మాటలు విని "హృషీకేశ! యోగిపుంగవులుకూడ మిమ్మే ధ్యానిస్తారు కదా! మీ కంటే వేరయిన, ధ్యానింప దగిన తత్త్వం ఇంకొకటి ఉన్నదంటున్నారే, దానిని గురించి తెలుసుకోవాలని నాకు చాల కుతూహలముగా ఉన్నది. ఈ చరాచరజగత్తుకు సృష్టిస్థితి సంహారకర్తలు మీరేకదా, తాము సర్వసమర్థులు. ఇలాంటి స్థితిలో ఉండికూడ, మీరు ఆ తత్త్వం కంటె భిన్నులే అయినట్లయితే, నాకాతత్త్వం యొక్క మాహాత్మ్యాన్ని వివరించి చెప్పండి." అని లక్ష్మీదేవి కోరింది.

అప్పుడు శ్రీమహావిష్ణువు "ప్రియా! ఆత్మ ఉన్నది చూడు, అది ద్వైత - అద్వైతాలకు, భావ - అభావాలకు అతీతం. దానికి ఆది - అంతం కూడ లేవు. శుద్ధజ్ఞానం చేత లభించే పరమానంద స్వరూపం కావడం వల్ల అది ఏకమాత్రం. [అంటే ఆత్మ అనేది ఒక్కటే. ఇంకొకటి లేదు. అదియే భిన్నరూపాలు ధరించి విభిన్నముగా కనబడుతూ భ్రమింప చేస్తూ ఉంటుంది] అదే సుందరమైన నా ఈశ్వరీయ స్వరూపం. ఆత్మ యొక్క ఏకత్వాన్నే అందరూ తెలుసుకోవాలి. భగవద్గీతలో ఈ విషయమే ప్రతిపాదింప బడింది." అని చెప్పాడు.

మహాతేజస్వి విష్ణుమూర్తి పలుకులు విని లక్ష్మీదేవి మళ్ళీ "ఆర్యా!

మీ యొక్క రూపమే స్వయంగా పరమానందసంధాయకం కదా! మనస్సునకు, వాక్కునకు అందకుండా ఆ స్వరూపం దూరంగా ఉంటున్నదికదా! అట్టి స్థితిలో గీత దానిని ఏ విధంగా బోధించ గలదు? [అంటే మనోవాక్కులు పాంచ భౌతిక శరీరానికి అంతర్గతాలు. ఈ గీతోపదేశం ఈ శరీరాన్ని దాటి లోపలినున్న మనోవాక్కులకు ఎలా చేరుతుంది? ఇది సర్వసాధారణ భ్రమ.] అనేది నా సందేహం. ఈ సందేహాన్ని మీరు నివారించాలి" అని ప్రార్థించింది. ఆమె మాటలు విని "సుందరీ! విను. నేను భగవద్గీతలో నా స్థితిని వివరించాను. మొదటి ఐదు అధ్యాయాలు ఐదు ముఖాలుగాను, తరువాత పది అధ్యాయాలను పది భుజాలుగాను, తరువాత 16వ అధ్యాయాన్ని ఉదరముగాను, చివరి రెండు అధ్యాయాలను నా పాదములుగాను తెలుసుకో. ఈ విధంగా భగవద్గీత 18 అధ్యాయాల వాఙ్మయాన్నంతటిని ఈశ్వరీయ మూర్తి*గా గ్రహించు. ఇలా తెలుసుకొన్నంత మాత్రానవే మహాపాపాలన్నీ నశిస్తాయి. ఉత్తముడు, బుద్ధిమంతుడయిన ఏ మానవుడు గీతలో ఒక అధ్యాయం కాని, అందులో కొంతకాని, లేక ఒక్క శ్లోకంకాని, లేక ఒక పాదంకాని, పాదంలోని సగంకాని, ప్రతిరోజూ అభ్యాసం చేస్తాడో అట్టివాడు 'సుశర్మ' వలె ముక్తిని పొందగలడు." అని వివరించాడు విష్ణుమూర్తి.

"దేవా! ఆ సుశర్మ ఎవరు? ఏ జాతి వాడు? అతనికి ముక్తి ఎలా లభించింది? ఇదంతా వివరించి చెప్పండి." అన్నది లక్ష్మీదేవి ఎంతో ఉత్సాహంగా.

అంతట విష్ణుమూర్తి సుశర్మవృత్తాంతాన్ని చెప్పనారంభించాడు.

---

* శ్లో. శృణు సుశ్రోణి! వక్ష్యామి గీతాసు స్థితిమాత్మనః।
వక్త్రాణి పంచ జానీహి పంచాధ్యాయాననుక్రమాత్॥
దశాధ్యాయాన్ భుజాంశ్చైకముదరం ద్వౌ పదాంబుజే।
ఏవమష్టాదశాధ్యాయీ వాఙ్మయీ మూర్తిరైశ్వరీ॥
[పద్మపురాణం- ఉ.ఖం. అధ్యా- 171,171/27-28,127,28]

ప్రియా! సుశర్మ చాల కపట బుద్ధికల మనిషి. పాపాత్ములలో శిరోమణి. అతడు వైదికజ్ఞానంలేని, క్రూరకర్మల నాచరించే బ్రాహ్మణులయింట్లో పుట్టాడు. అందుచేత అతనికి ధ్యానం, జపం, హోమం, అతిథిసత్కారం – ఇలాంటి వేమీ లేవు. సర్వదా విషయవాసనలతో లంపటుడై ఉండేవాడు. నాగలిదున్నుకొని, ఆకులమ్ముకొని జీవనం సాగించేవాడు. మద్యమాంసాలు సేవించేవాడు. ఇలా అతని జీవితంలో చాలా భాగం గడిచిపోయింది. ఒకనాడు ఆకులు సేకరించుకొనే నిమిత్తం సుశర్మ ఒక మునివాటికలో తిరుగాడు తున్నాడు. ఇంతలో ఒక కాలసర్పం అతనిని కాటేసింది. చనిపోయాడు. అనంతరం అతడు నరకయాతనల ననుభవించి మళ్ళీ భూలోకంలో బరువులు మోసే ఎద్దుగా జన్మించాడు. దానిని ఒక కుంటివాడు తన జీవనయానం కోసం కొన్నాడు. తన వీపుమీద కుంటివాణ్ణి మోస్తూ నానా యాతనలూ అనుభవిస్తోంది. ఏడెనిమిది ఏళ్ళు గడిచాయి. ఒకరోజున కుంటివాడు ఒక ఎత్తయిన చోటుకు ఎద్దును వేగంగా తోలుతున్నాడు. అది అలసిపోయి, క్రింద పడి మూర్ఛిల్లి మరణించింది. ఏం జరిగిందో అనుకొంటూ చాలామంది జనాలు అక్కడ గుమిగూడారు. అందులో ఒకపుణ్యాత్ముడు ఎద్దు మీద జాలిపడి, దానికి మేలు కలగాలని భావించి, తన పుణ్యాన్ని ధారపోశాడు. అలాగే మరికొంతమంది పుణ్యాత్ములుకూడ తమతమ పుణ్యాలను గుర్తుచేసుకొని దానికోసం ధారపోశారు. ఆ గుంపులో ఒక వేశ్య కూడ వుంది. ఆమెకు తానేమయినా పుణ్యం చేసిందో, లేదో తెలియదుకాని, ఆ ప్రజల స్ఫూర్తితో ఆమె కూడ సద్భావనతో ఆ ఎద్దుకోసం ఎంతో కొంత పుణ్యం త్యాగం చేసింది.

ఆ తరువాత యమదూతలు వచ్చి చనిపోయిన ఎద్దు ఆత్మను యమలోకానికి తీసుకొని పోయారు. అయితే అక్కడ వేశ్య త్యాగం చేసిన పుణ్యఫలం వల్లనే ఈఎద్దుకు మోక్షం వచ్చిందని నిర్ణయింప బడింది. ఎద్దు మరల భూలోకంలో ఉత్తమబ్రాహ్మణ వంశంలో పుట్టింది. ఆ బ్రాహ్మణునికి పూర్వజన్మస్మృతి పోలేదు. కొంతకాలం

తరువాత అతడు జ్ఞానియై, ఒకరోజున ఆ వేశ్యయింటికి వెళ్ళాడు. ఆమె చేసిన దానం గురించి అడిగాడు. ఆమె అయనను సాదరముగా గౌరవించి "ఆ పంజరంలోని రామచిలుకను చూడండి. అది ప్రతిరోజూ ఏదో చదువుతూ ఉంటుంది. దానివల్ల నా అంతఃకరణం పవిత్రమైనది. ఆ పుణ్యాన్నే నేను మీకు దానం చేశాను." అని చెప్పింది. ఆ చిలుక చదివే దేమిటో ఆమెకూ తెలియదు. అందుచేత వారిద్దరూ కలిసి ఆ చిలుకనే అడిగారు. ఆ చిలుక తన పూర్వజన్మ విషయాన్ని గుర్తు చేసుకొని చెప్పడం ప్రారంభించింది.

"పూర్వజన్మలో నేనొక విద్వాంసుడను. నాకు విద్వాంసుడనే గర్వం చాలా ఎక్కువగా ఉండేది. నా గర్వం, రాగద్వేషాలు ఎంతగా పెరిగాయంటే గుణవంతులయిన విద్వాంసులను చూచి ఎంతో ఈర్ష్యపడేవాడను. కొంత కాలానికి చనిపోయి, ఏవగింపు కలిగించే అనేక జన్మలనెత్తాను. తరువాత ఈ లోకంలో మళ్ళీ మానవుడనై పుట్టాను. కాని ఒక సద్గురువును నిందించిన కారణంగా చిలుకనై పుట్టాను. గ్రీష్మకాలంలో తట్టుకోలేక, ఒకసారి మార్గమధ్యంలో పడిపోయాను. ఒక మహాత్ముడైన ముని నన్ను లేవదీసి, సేదదీర్చి, తన ఆశ్రమంలోని పంజరంలో పెట్టాడు. అక్కడే నేను చదువు నేర్చుకొన్నాను. ఎందుచేతనంటే అక్కడున్న మునిబాలకులంతా ప్రతిరోజూ ఎంతో ఆదరంగా భగవద్గీత మొదటి అధ్యాయమయిన 'అర్జున విషాదయోగము'ను ఆవృత్తి చేస్తూ ఉండేవారు. అది విని విని నాకు కూడ కంఠస్థమయినది. ఇలా ఉండగా దొంగతనాలు చేసే ఒక బోయవాడు నన్ను అక్కడ నుండి దొంగిలించాడు. వానివద్ద నుండి ఈమె నన్ను కొన్నది. ఇది - నా వృత్తాంతం." అన్నది. ఇంకాకొనసాగిస్తూ - "పూర్వం నేను భగవద్గీత ప్రథమాధ్యాయం అభ్యాసం చేశానని చెప్పానుకదా! దాని పుణ్యం వల్ల నేను సమస్త పాపాలనుండి విముక్తి పొందాను. ఆ కారణంగానే ఆ వేశ్యయొక్క అంతఃకరణం కూడ పరిశుద్ధ మయింది. ఈ పుణ్యం వలననే ద్విజ శ్రేష్ఠుడయిన సుశర్మ కూడ పాపవిముక్తి పొందాడు." అని ముగించింది.

ఈ విధంగా పరస్పరం భగవద్గీత ప్రథమాధ్యాయ మాహాత్మ్యం గురించి ముచ్చటించుకొని ఆ ముగ్గురూ కూడా నిరంతరం గీతాభ్యాసం చేయసాగారు. జ్ఞానులై ముక్తి పొందారు. అందుచేత భగవద్గీత ప్రథమాధ్యాయాన్ని శ్రద్ధాభక్తులతో ఎవరు చదువుతారో, ఎవరు అభ్యాసం చేస్తారో, ఎవరు వింటారో వారందరు కూడ ఈ భవసాగరాన్ని తరించుటలో ఏ విధమైన ఇబ్బందులు అనుభవించరు."

"ఇది భగవద్గీత ప్రథమాధ్యాయ మాహాత్మ్యము" - దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వివరించారు.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీతా
## అథ ప్రథమోఽధ్యాయః - అర్జునవిషాదయోగః

ధృతరాష్ట్ర ఉవాచ

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః ।
మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ ॥ 1 ॥

సంజయ ఉవాచ

దృష్ట్వా తు పాండవానీకం వ్యూఢం దుర్యోధనస్తదా ।
ఆచార్యముపసంగమ్య రాజా వచనమబ్రవీత్ ॥ 2 ॥

పశ్యైతాం పాండుపుత్రాణామ్ ఆచార్య మహతీం చమూమ్ ।
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా ॥ 3 ॥

అత్ర శూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి ।
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః ॥ 4 ॥

ధృష్టకేతుశ్చేకితానః కాశిరాజశ్చ వీర్యవాన్ ।
పురుజిత్ కుంతిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః ॥ 5 ॥

యుధామన్యుశ్చ విక్రాంత ఉత్తమౌజాశ్చ వీర్యవాన్ ।
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః ॥ 6 ॥

అస్మాకం తు విశిష్టా యే తాన్నిబోధ ద్విజోత్తమ ।
నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమి తే ॥ 7 ॥

భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః ।
అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తిస్తథైవ చ ॥ 8 ॥

అన్యే చ బహవః శూరా మదర్థే త్యక్తజీవితాః ।
నానాశస్త్రప్రహరణాః సర్వే యుద్ధవిశారదాః ॥ 9 ॥

అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్ ।
పర్యాప్తం త్విదమేతేషాం బలం భీమాభిరక్షితమ్ ॥ 10 ॥

అయనేషు చ సర్వేషు యథాభాగమవస్థితాః ।
భీష్మమేవాభిరక్షంతు భవంతః సర్వ ఏవ హి ॥ 11 ॥

తస్య సంజనయన్ హర్షం కురువృద్ధః పితామహః ।
సింహనాదం వినద్యోచ్చైః శఙ్ఖం దధ్మౌ ప్రతాపవాన్ ॥ 12 ॥

తతఃశఙ్ఖాశ్చ భేర్యశ్చ పణవానకగోముఖాః ।
సహసైవాభ్యహన్యన్త స శబ్దస్తుములోఽభవత్ ॥ 13 ॥

తతః శ్వేతైర్హయైర్యుక్తే మహతి స్యందనే స్థితౌ ।
మాధవః పాండవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః ॥ 14 ॥

పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః ।
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః ॥ 15 ॥

అనంతవిజయం రాజా కుంతీపుత్రో యుధిష్ఠిరః ।
నకులః సహదేవశ్చ సుఘోషమణిపుష్పకౌ ॥ 16 ॥

కాశ్యశ్చ పరమేష్వాసః శిఖండీ చ మహారథః ।
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకిశ్చాపరాజితః ॥ 17 ॥

ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే ।
సౌభద్రశ్చ మహాబాహుః శంఖాన్దధ్ముః పృథక్ పృథక్ ॥ 18 ॥

స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్ ।
నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయన్ ॥ 19 ॥

అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః ।
ప్రవృత్తే శస్త్రసంపాతే ధనురుద్యమ్య పాండవః ॥ 20 ॥
హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే ।

అర్జున ఉవాచ

సేనయోరుభయోర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత ॥ 21 ॥

యావదేతాన్ నిరీక్షేఽహం యోద్ధుకామానవస్థితాన్ ।
కైర్మయా సహ యోద్ధవ్యమ్ అస్మిన్ రణసముద్యమే ॥ 22 ॥

యోత్స్యమానానవేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః ।
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేః యుద్ధే ప్రియచికీర్షవః ॥ 23 ॥

సంజయ ఉవాచ

ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత ।
సేనయోరుభయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్ ॥ 24 ॥

భీష్మద్రోణప్రముఖతః సర్వేషాం చ మహీక్షితామ్ ।
ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి ॥ 25 ॥

తత్రాపశ్యత్ స్థితాన్ పార్థః పితౄనథ పితామహాన్ ।
ఆచార్యాన్ మాతులాన్ భ్రాతౄన్ పుత్రాన్ పౌత్రాన్ సఖీంస్తథా ॥ 26 ॥
శ్వశురాన్ సుహృదశ్చైవ సేనయోరుభయోరపి ।

తాన్ సమీక్ష్య స కౌంతేయః సర్వాన్ బంధూనవస్థితాన్ ॥ 27 ॥
కృపయా పరయాఽవిష్టో విషీదన్నిదమబ్రవీత్ ।

అర్జున ఉవాచ

దృష్ట్వేమం స్వజనం కృష్ణ యుయుత్సుం సముపస్థితమ్ ॥ 28 ॥

సీదంతి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి ।
వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే ॥ 29 ॥

గాండీవం స్రంసతే హస్తాత్ త్వక్చైవ పరిదహ్యతే ।
న చ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః ॥ 30 ॥

నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ ।
న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజనమాహవే ॥ 31 ॥

న కాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖాని చ ।
కిం నో రాజ్యేన గోవింద కిం భోగైర్జీవితేన వా ॥ 32 ॥

యేషామర్థే కాంక్షితం నో రాజ్యం భోగాః సుఖాని చ ।
త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాంస్త్యక్త్వా ధనాని చ ॥ 33 ॥

ఆచార్యాః పితరః పుత్రాస్తథైవ చ పితామహాః ।
మాతులాః శ్వశురాః పౌత్రాః శ్యాలాః సంబంధినస్తథా ॥ 34 ॥

ఏతాన్న హంతుమిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన ।
అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిం ను మహీకృతే ॥ 35 ॥

నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతిః స్యాజ్జనార్దన ।
పాపమేవాశ్రయేదస్మాన్ హత్వైతానాతతాయినః ॥ 36 ॥

తస్మాన్నార్హా వయం హంతుం ధార్తరాష్ట్రాన్ స్వబాంధవాన్ ।
స్వజనం హి కథం హత్వా సుఖినః స్యామ మాధవ? ॥ 37 ॥

యద్యప్యేతే న పశ్యంతి లోభోపహతచేతసః ।
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్ ॥ 38 ॥

కథం న జ్ఞేయమస్మాభిః పాపాదస్మాన్నివర్తితుమ్ ।
కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భిర్జనార్దన ॥ 39 ॥

కులక్షయే ప్రణశ్యంతి కులధర్మాః సనాతనాః ।
ధర్మే నష్టే కులం కృత్స్నమధర్మోఽభిభవత్యుత ॥ 40 ॥

అధర్మాభిభవాత్ కృష్ణ ప్రదుష్యంతి కులస్త్రియః ।
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః ॥ 41 ॥

సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ ।
పతంతి పితరో హ్యేషాం లుప్తపిండోదకక్రియాః ॥ 42 ॥

దోషైరేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః ।
ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః ॥ 43 ॥

ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన ।
నరకేఽనియతం వాసో భవతీత్యనుశుశ్రుమ ॥ 44 ॥

అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్ ।
యద్రాజ్యసుఖలోభేన హంతుం స్వజనముద్యతాః ॥ 45 ॥

యది మామప్రతీకారమశస్త్రం శస్త్రపాణయః ।
ధార్తరాష్ట్రా రణే హన్యుస్తన్మే క్షేమతరం భవేత్ ॥ 46 ॥

సంజయ ఉవాచ

ఏవముక్త్వార్జునః సంఖ్యే రథోపస్థ ఉపావిశత్ ।
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః ॥ 47 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
అర్జున విషాదయోగో నామ ప్రదమోఽధ్యాయః ॥౧॥

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-ద్వితీయాధ్యాయ మాహాత్మ్యము

'లక్ష్మీ! ప్రథమాధ్యాయం యొక్క చక్కని ఉపాఖ్యానాన్ని నేను నీకు వినిపించాను. ఇప్పుడు రెండవ అధ్యాయం యొక్క మాహాత్మ్యం విను' అని విష్ణుమూర్తి చెప్పిన కథను శివుడు పార్వతికి వివరిస్తున్నాడు.

దక్షిణదేశంలో 'పురందరపురం' అనే ఒక గ్రామం ఉంది. అందు వేదవేత్తలయిన ఎంతోమంది బ్రాహ్మణులుండేవారు. వారిలో దేవశర్మ ఒకడు. ఆయనకు అతిథి పూజలు, వేదాధ్యయనాలు, వేదశాస్త్ర విశేషాల చర్చలు, తపస్సు, యజ్ఞానుష్ఠాన పనులు అంటే ఎంతో ఇష్టం, గౌరవం కూడ. ఆయన ఉత్తమ ద్రవ్యాలతో హోమములు చేసి చాలాకాలం దేవతలను తృప్తిపరచాడు. కాని, ఆ సద్బ్రాహ్మణునకు కూడ ఎల్లప్పుడూ ఉండవలసిన మనశ్శాంతి మాత్రం లభించలేదు. ఆయన పరమకల్యాణ మయమైన తత్త్వజ్ఞానాన్ని పొందాలనే కాంక్షతో ప్రతిరోజు చక్కని పూజా ద్రవ్యాలతో, సత్యసంకల్పులయిన తపస్వులను సేవించ నారంభించాడు. ఇలా ఆయన జీవితంలో కొంతకాలం గడిచింది. ఒకానొక రోజున సర్వ సంగ పరిత్యాగియైన మహాత్ముడొకడు ఆయన యెదుట సాక్షాత్కరించాడు. ఆయన పరిపూర్ణానుభవం కలవాడు. కామనారహితుడు. నాసికాగ్రంపై దృష్టిని కేంద్రీకరించి భగవద్దర్శనం చేయుగల మహాత్ముడు. నిరంతరం పరమాత్మ చింతనతో ఆనంద పరవశుడై ఉంటాడాయన. నిత్య సంతుష్టుడయిన ఆ మహాత్ముని చూచి, దేవశర్మ హృదయపూర్వకముగా పవిత్రభావంతో నమస్కరించి, "మహాత్మా! నాకు శాంతి ఎలా లభిస్తుంది?" అని ప్రశ్నించాడు. అప్పుడా మహాత్ముడు "దేవశర్మా! సౌపురమనే గ్రామంలో మిత్రవంతుడనే వ్యక్తి ఉన్నాడు. అతడు మేకలను మేపుకొంటూ ఉంటాడు. అతడు నీకు ఉపదేశం చేస్తాడు. వెళ్ళు" అని చెప్పాడు.

దేవశర్మ ఆ మహాత్ముని పాదాలమీద వ్రాలి సెలవుకొని, అన్ని విధాల సమృద్ధి చెందిన సౌపురగ్రామం చేరాడు. దానికి ఉత్తర ప్రాంతంలో ఒక విశాలమయిన ఉద్యానవనం. అక్కడొక నది. ఆ నదిగట్టున ఒక శిలపైన మిత్రవంతుడు కూర్చుని ఉన్నాడు. అతని నేత్రాలు ఆనందాతిశయంతో ప్రకాశిస్తున్నాయి. అతడు నిశ్చలమయిన దృష్టితో చూస్తున్నాడు. అతని నివాస పరిసరాల్లో పరస్పర విరోధ జంతువులన్నీ ఎంతో మైత్రితో ప్రేమతో తిరుగాడుతున్నవి. మందమందమైన వాయువు వీస్తోంది. ఆనందంగా మనోహరంగా ఉన్న మిత్రవంతుని స్పర్శవల్ల, చల్లని చూపులవల్ల అచటి నేల కూడ అమృతాన్ని చిందిస్తోంది. ధ్యాన నిమగ్నుడై యున్న మిత్రవంతుని చూచి దేవశర్మ చాల ఆనందించాడు. ఎంతో ఉత్సాహంతో అతనిని సమీపించాడు. ఆ ధ్యానం పూర్తియైన పిమ్మట వినయ శీలుడైన మిత్రవంతుడు కూడ శిరసువంచి దేవశర్మకు అతిథిసత్కారాలు చేశాడు. "మహాత్మా! ఆత్మజ్ఞానాన్ని గురించి తెలుసుకోవాలని, పొందాలని కాంక్షిస్తున్నాను. ఈ విషయమై తాము నాకేదయిన ఉపదేశం చేయాలి. దాని వలన నాకు ఆత్మజ్ఞానం సిద్ధించాలి." అని మిత్రవంతుని దేవశర్మ ప్రార్థించాడు.

ఆ మాటలు విని మిత్రవంతు డొక్కక్షణం ఆలోచించాడు. 'మహానీయా! నేనొకప్పుడు అడవుల్లో మేకలను మేపుకొంటూ తిరుగుతున్నాను. ఇంతలో ఒక భయంకరమైన పెద్ద పులి నాకంటబడింది. అది అన్నింటిని తినేసేలా ఉంది. నన్ను కూడ చంపకమానదని భయం కలిగింది. మేకల గుంపు కకావికలై పరుగెత్తి పోతోంది. కాని ఒక మేక మాత్రం నిర్భయంగా నిలుచుని, చాల ధైర్యంగా పులికి దగ్గరగా పోతున్నది. పులి దానిని చూచి స్థాణువులా నిలబడిపోయింది. "ఓ వ్యాఘ్రమా! నీకిష్టమైన ఆహారాన్ని నేను ఎదురుగానే వున్నాను. నా మాంసమారగించి తృప్తి పొందుము. ఇలాగ నిలబడి పోయావేమి? నన్నుతినాలనే కోరిక నీకు కలగడం లేదా?" అని అడిగింది మేక. "ఓ మేక! నీవు ఈ చోటుకు రాగానే నాకు ఏవిధమయిన ద్వేష భావమూ కలగడం లేదు. ఆకలి దప్పులు కూడ మాయమయ్యాయి.

అందుచేత నీవు దగ్గరగా వచ్చినా, చంపితినాలని లేదు." అన్నది పులి. 'ఇంత నిర్భయత్వం ఎలా వచ్చిందో నాకే తెలియదు. నీకేమైన తెలిస్తే చెప్పగలవా' అడిగింది మేక. 'నాకు కూడ తెలియదు. అయినా, అక్కడొక మహాపురుషుడున్నాడు. ఆయననడుగుదాం. పద' అంది పులి. ఆ రెండూ కలసి వస్తున్నాయి. వాని ప్రవర్తన నాకు చాలా విస్మయం కలిగించింది. ఇంతలో ఆ రెండూ నా దగ్గరకే వచ్చి ప్రశ్నించాయి. నేను నిలబడి ఉన్న చెట్టుపైన ఒక కోతి కూర్చుని ఉంది. ఆ రెంటితోపాటు నేను కూడ వానరరాజును ఈ విషయమై ప్రశ్నించాను. అంతట ఆ వానరం ఇలా చెప్పసాగింది.

"ఓ మేకల కాపరీ! విను. ఈ విషయంలో నీకొక ప్రాచీన వృత్తాంతం వినిపిస్తాను. ఇక్కడకు ఎదురుగా అదిగో అలా చూడు. అక్కడ లోపలగా ఒక అందమయిన ఆలయం. అందు బ్రహ్మ ప్రతిష్ఠితమయిన శివలింగం. పూర్వకాలంలో సుకర్ముడనే బుద్ధిమంతుడయిన మహాత్ముడొకడు అక్కడ చాలాకాలం ఉండి, తపస్సు చేసుకొంటూ శివుని ఉపాసించేవాడు. ప్రతిరోజు అడవిలోనికి వెళ్ళి పువ్వులు కోసుకొని తెచ్చి, ఈ నదిలోని పవిత్ర జలాలచే అభిషేకం చేసి, పూజలు చేసేవాడు. నిత్యం శివారాధన చేసేవాడు. చాలాకాలం తరువాత ఒక అతిథి ఆయన వద్దకు వచ్చాడు. సుకర్ముడు ఆయనకు ఫలాలు సమర్పించి, అయ్యా! నేను తత్త్వజ్ఞానం పొందాలనే కోరికతో చాలాకాలం నుండి శివారాధన చేస్తున్నాను. నేటితో ఆ ఆరాధన పరిపక్వమయింది. మీ వంటి మహాపురుషులు ఇక్కడకు విచ్చేయడం వల్ల నాకు తత్త్వజ్ఞానం లభించింది." అన్నాడు.

సుకర్ముని పలుకులకు తపస్వియైన ఆ అతిథి ప్రసన్నుడైనాడు. ఆయన ఒక శిలాఫలకంపై భగవద్గీత రెండవ అధ్యాయం [సాంఖ్యయోగం] పూర్తిగా వ్రాసి యిచ్చి, "అయ్యా! నీవు దీనిని ప్రతిరోజూ చదువు. ఇతరులచేత చదివించు. దీనివల్ల నీకు ఆత్మజ్ఞానం లభించి సఫలమనోరథుడవౌతావు." అని పలుకుతూనే అంతర్ధానమైపోయాడు. సుకర్ముడు ఆశ్చర్యచకితుడై ఆ మహాత్ముని ఆదేశాన్ని నిరంతరం పాటిస్తూ వచ్చాడు. అందువలన అతని

అంతఃకరణం పవిత్రమై ఆయునకు ఆత్మజ్ఞానం లభించింది. తరువాత ఆయన ఎక్కడెక్కడకు వెళ్ళినా, ఆ తపోవనం ప్రశాంతంగా కనిపించేది. అక్కడ శీతోష్ణాలు, రాగద్వేషాలు, సుఖదుఃఖాదులు కనిపించేవి కావు. భయమనేది ఉండేదికాదు. ఇదంతా భగవద్గీత ద్వితీయాధ్యాయాన్ని అధ్యయనం చేయడం వల్ల కల్గిన ఫలితమని నీవు గ్రహించు" అని ముగించింది.

వానర రాజు పలుకులు విని నేను కూడ శివాలయం వద్దకు వెళ్ళాను. అక్కడ ఒక శిలాఫలకం మీద వ్రాసియున్న భగవద్గీత ద్వితీయాధ్యాయాన్ని పరిశీలించి చదివాను. మరల మరల చదివాను. ఆ ఆవృత్తి చేత నా తపస్సు ఫలించింది. నాకు కూడ ఆత్మజ్ఞానం సిద్ధించింది.

అందుచేత ఓ మహాత్మా! నీవు కూడ భగవద్గీత రెండవ అధ్యాయాన్ని భక్తితో పఠించు, నీకు కూడ తప్పక ముక్తి లభిస్తుంది." అని చెప్పాడు మిత్రవంతుడు దేవశర్మతో.

మిత్రవంతుని ఉపదేశం విని దేవశర్మ అతనిని సత్కరించి, ప్రణమిల్లి తిరిగి పురందరపురం చేరుకున్నాడు. ఒకనాడు అక్కడ దేవాలయానికి వెళ్ళాడు. ఇంతకు ముందు చెప్పబడిన ఆత్మజ్ఞాని యైన మహాత్ముడే అక్కడ కనిపించాడు. జరిగిన వృత్తాంత మంతా ఆయనకు నివేదించాడు. ఆయన వల్లనే భగవద్గీత ద్వితీయాధ్యాయం ఉపదేశం పొందాడు. పవిత్రమైన మనస్సుతో ప్రతిరోజు మానకుండ శ్రద్ధతో ద్వితీయాధ్యాయం పఠించాడు. ప్రశంసాయోగ్యమయిన, అనవద్యమయిన, పరమపదాన్ని పొందగలిగాడు.

"ఇది భగవద్గీత ద్వితీయాధ్యాయ మాహాత్మ్యము" - దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వివరించారు.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

## అథ ద్వితీయోఽధ్యాయః - సాంఖ్యయోగః

### సంజయ ఉవాచ

తం తథా కృపయావిష్టమశ్రుపూర్ణాకులేక్షణమ్ ।
విషీదంతమిదం వాక్యమువాచ మధుసూదనః ॥ 1 ॥

### శ్రీభగవానువాచ

కుతస్త్వాకశ్మలమిదం విషమే సముపస్థితమ్ ।
అనార్యజుష్టమస్వర్గ్యమకీర్తికరమర్జున ॥ 2 ॥

క్లైబ్యం మా స్మ గమః పార్థ నైతత్త్వయ్యుపపద్యతే ।
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప ॥ 3 ॥

### అర్జున ఉవాచ

కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన ।
ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదన ॥ 4 ॥

గురూనహత్వా హి మహానుభావాన్
శ్రేయో భోక్తుం భైక్ష్యమపీహ లోకే ।
హత్వార్థకామాంస్తు గురూనిహైవ
భుఞ్జీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్ ॥ 5 ॥

న చైతద్విద్మః కతరన్నో గరీయో
యద్వా జయేమ యది వా నో జయేయుః ।
యానేవ హత్వా న జిజీవిషామః
తేఽవస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః ॥ 6 ॥

కార్పణ్యదోషోపహతస్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః ।
యచ్ఛ్రేయః స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్ ॥ 7 ॥

న హి ప్రపశ్యామి మమాపనుద్యాద్
యచ్ఛోకముచ్ఛోషణమింద్రియాణామ్ ।
అవాప్య భూమావసపత్నమృద్ధం
రాజ్యం సురాణామపి చాధిపత్యమ్ ॥ 8 ॥

సంజయ ఉవాచ

ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరంతప ।
న యోత్స్య ఇతి గోవిందముక్త్వా తూష్ణీం బభూవ హ ॥ 9 ॥

తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత ।
సేనయోరుభయోర్మధ్యే విషీదంతమిదం వచః ॥ 10 ॥

శ్రీ భగవానువాచ

అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే ।
గతాసూనగతాసూంశ్చ నానుశోచంతి పండితాః ॥ 11 ॥

న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః ।
న చైవ న భవిష్యామః సర్వే వయమతః పరమ్ ॥ 12 ॥

దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా ।
తథా దేహాంతరప్రాప్తిః ధీరస్తత్ర న ముహ్యతి ॥ 13 ॥

మాత్రాస్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణసుఖదుఃఖదాః ।
ఆగమాపాయినోఽనిత్యాస్తాంస్తితిక్షస్వ భారత ॥ 14 ॥

యం హి న వ్యథయంత్యేతే పురుషం పురుషర్షభ ।
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే ॥ 15 ॥

నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః ।
ఉభయోరపి దృష్టోఽన్తః త్వనయోస్తత్త్వదర్శిభిః ॥ 16 ॥

అవినాశి తు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్ ।
వినాశమవ్యయస్యాస్య న కశ్చిత్ కర్తుమర్హతి ॥ 17 ॥

అంతవంత ఇమే దేహా నిత్యస్యోక్తాః శరీరిణః ।
అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత ॥ 18 ॥

య ఏనం వేత్తి హంతారం యశ్చైనం మన్యతే హతమ్ ।
ఉభౌ తౌ న విజానీతో నాయం హంతి న హన్యతే ॥ 19 ॥

న జాయతే మ్రియతే వా కదాచిత్
నాయం భూత్వా భవితా వా న భూయః ।
అజో నిత్యః శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే ॥ 20 ॥

వేదావినాశినం నిత్యం య ఏనమజమవ్యయమ్ ।
కథం స పురుషః పార్థ కం ఘాతయతి హంతి కమ్ ॥ 21 ॥

వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి ।
తథా శరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి నవాని దేహీ ॥ 22 ॥

నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః ।
న చైనం క్లేదయంత్యాపో న శోషయతి మారుతః ॥ 23 ॥

అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవ చ ।
నిత్యః సర్వగతః స్థాణురచలోఽయం సనాతనః ॥ 24 ॥

అవ్యక్తోఽయమచింత్యోఽయమవికార్యోఽయముచ్యతే ।
తస్మాదేవం విదిత్వైనం నానుశోచితుమర్హసి ॥ 25 ॥

అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్ ।
తథాపి త్వం మహాబాహో నైవం శోచితుమర్హసి ॥ 26 ॥

జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ ।
తస్మాదపరిహార్యేఽర్థే న త్వం శోచితుమర్హసి ॥ 27 ॥

అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత ।
అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా ॥ 28 ॥

ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేనమాశ్చర్యవద్వదతి తథైవ చాన్యః ।
ఆశ్చర్య వచ్చైనమన్యః శృణోతి శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్ ॥ 29 ॥

దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత ।
తస్మాత్ సర్వాణి భూతాని న త్వం శోచితుమర్హసి ॥ 30 ॥

స్వధర్మమపి చావేక్ష్య న వికమ్పితుమర్హసి ।
ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే ॥ 31 ॥

యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వారమపావృతమ్ ।
సుఖినః క్షత్రియాః పార్థ లభంతే యుద్ధమీదృశమ్ ॥ 32 ॥

అథ చేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి ।
తతస్స్వధర్మం కీర్తిం చ హిత్వా పాపమవాప్స్యసి ॥ 33 ॥

అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తేఽవ్యయామ్ ।
సంభావితస్య చాకీర్తిః మరణాదతిరిచ్యతే ॥ 34 ॥

భయాద్రణాదుపరతం మంస్యన్తే త్వాం మహారథాః ।
యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ ॥ 35 ॥

అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యన్తి తవాహితాః ।
నిందంతస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్ ॥ 36 ॥

హతో వా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్ ।
తస్మాదుత్తిష్ఠ కౌన్తేయ యుద్ధాయ కృతనిశ్చయః ॥ 37 ॥

సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ ।
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి ॥ 38 ॥

ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు ।
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి ॥ 39 ॥

నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే ।
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ ॥ 40 ॥

వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ కురునందన ।
బహుశాఖా హ్యనంతాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్ ॥ 41 ॥

యామిమాం పుష్పితాం వాచం ప్రవదంత్యవిపశ్చితః ।
వేదవాదరతాః పార్థ నాన్యదస్తీతి వాదినః ॥ 42 ॥

కామాత్మానః స్వర్గపరా జన్మకర్మఫలప్రదామ్ ।
క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి ॥ 43 ॥

భోగైశ్వర్యప్రసక్తానాం తయాపహృతచేతసామ్ ।
వ్యవసాయాత్మికా బుద్ధిః సమాధౌ న విధీయతే ॥ 44 ॥

త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున ।
నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ ॥ 45 ॥

యావానర్థ ఉదపానే సర్వతః సంప్లుతోదకే ।
తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః ॥ 46 ॥

కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ।
మా కర్మఫలహేతుర్భూః మా తే సంగోఽస్త్వకర్మణి ॥ 47 ॥

యోగస్థః కురు కర్మాణి సంగం త్యక్త్వా ధనంజయ ।
సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే ॥ 48 ॥

దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ ।
బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణాః ఫలహేతవః ॥ 49 ॥

బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే ।
తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మసు కౌశలమ్ ॥ 50 ॥

కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః ।
జన్మబంధవినిర్ముక్తాః పదం గచ్ఛంత్యనామయమ్ ॥ 51 ॥

యదా తే మోహకలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి ।
తదా గంతాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ ॥ 52 ॥

శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా ।
సమాధావచలా బుద్ధిస్తదా యోగమవాప్స్యసి ॥ 53 ॥

అర్జున ఉవాచ

స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ ।
స్థితధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్ ॥ 54 ॥

## శ్రీ భగవానువాచ

ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్ ।
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే ॥ 55 ॥

దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః ।
వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే ॥ 56 ॥

యః సర్వత్రానభిస్నేహః తత్తత్ ప్రాప్య శుభాశుభమ్ ।
నాభినందతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥ 57 ॥

యదా సంహరతే చాయం కూర్మోఽంగానీవ సర్వశః ।
ఇంద్రియాణీంద్రియార్థేభ్యః తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥ 58 ॥

విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః ।
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే ॥ 59 ॥

యతతో హ్యపి కౌంతేయ పురుషస్య విపశ్చితః ।
ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః ॥ 60 ॥

తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః ।
వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥ 61 ॥

ధ్యాయతో విషయాన్ పుంసః సంగస్తేషూపజాయతే ।
సంగాత్ సంజాయతే కామః కామాత్ క్రోధోఽభిజాయతే ॥ 62 ॥

క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్ స్మృతివిభ్రమః ।
స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ ప్రణశ్యతి ॥ 63 ॥

రాగద్వేషవియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్ ।
ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాదమధిగచ్ఛతి ॥ 64 ॥

ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే ।
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే ॥ 65 ॥

నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా ।
న చాభావయతః శాంతిః అశాంతస్య కుతః సుఖమ్ ॥ 66 ॥

ఇంద్రియాణాం హి చరతాం యన్మనోఽను విధీయతే ।
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివాంభసి ॥ 67 ॥

తస్మాద్యస్య మహాబాహో! నిగృహీతాని సర్వశః ।
ఇంద్రియాణీంద్రియార్థేభ్యః తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥ 68 ॥

యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ ।
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః ॥ 69 ॥

ఆపూర్యమాణమచలప్రతిష్ఠం
సముద్రమాపః ప్రవిశంతి యద్వత్ ।
తద్వత్ కామా యం ప్రవిశంతి సర్వే
స శాంతిమాప్నోతి న కామకామీ ॥ 70 ॥

విహాయ కామాన్ యః సర్వాన్ పుమాంశ్చరతి నిస్పృహః ।
నిర్మమో నిరహంకారః స శాంతిమధిగచ్ఛతి ॥ 71 ॥

ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి ।
స్థిత్వాస్యామంతకాలేఽపి బ్రహ్మనిర్వాణమృచ్ఛతి ॥ 72 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
సాంఖ్యయోగో నామ ద్వితీయోఽధ్యాయః ॥౨॥

* * *

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-తృతీయాధ్యాయ మాహాత్మ్యము

**మూ**డవ అధ్యాయం యొక్క మాహాత్మ్యాన్ని శివుడు పార్వతికి ఇలా వివరిస్తున్నాడు. ప్రియా!

పూర్వం జనస్థానంలో కౌశిక వంశోద్భవుడయిన ఒక బ్రాహ్మణుడుండేవాడు. అతడు తన జాతి ధర్మాలను విడచి, వైశ్యధర్మమైన వ్యాపారం చేస్తూ ఉండేవాడు. అతనికి పరస్త్రీలతో వ్యభిచరించే వ్యసనం కూడ ఉండేది. ఎల్లప్పుడు జూదమాడుతు, మద్యం సేవిస్తూ, వేటాడుతూ జీవులను హింసించేవాడు. అతని సంపద అంతా పోయిన తరువాత ఆ ప్రాంతం వదిలి, ఉత్తరదేశం పోయి మరల వ్యాపారం చేసి, చాలధనంతో ఇంటికి తిరిగి వస్తూండగా, దారిలో మార్గప్రయాణం వల్ల బాగా అలసట చెందాడు. సూర్యాస్తమయం తరువాత చిక్కని చీకటి అలుముకున్న సమయంలో ఒక దొంగలముఠా అతనిని చావబాది ధనం దోచుకుపోయారు. అతడు మరణించాడు. ధర్మలోపం వల్ల అతడొక భయంకర ప్రేతంగా ఆవిర్భవించాడు.

అతనికొడుకు ధర్మబుద్ధికలవాడు. వేద విద్వాంసుడు. చాలకాలమై బయలుదేరి వెళ్ళిన తండ్రి ఇంకారాలేదేమిటా? అనుకొంటూ ఇల్లు విడచి వెతుక్కుంటూ బయలుదేరాడు. మార్గమధ్యంలో ఎంతోమంది ప్రయాణీకులను అడుగుతూనే ఉన్నాడు. కాని తండ్రి సమాచారం లేదు. ఒకరోజున తన తండ్రి మిత్రుడొకడు ఎదురయ్యాడు. అతని ద్వారా తండ్రి వృత్తాంతాన్ని, మరణ వార్తను తెలుసుకొని ఎంతో దుఃఖించాడు. అతడు విద్వాంసుడు, బుద్ధిశాలి కదా! ఆలోచించి తండ్రికి పరలోక కర్మలు చేయాలని తలంచాడు. కాశికి పోవాలనుకున్నాడు. మార్గమధ్యంలో ఏడెనిమిది మజిలీలు చేసి తొమ్మిదవనాడు ప్రయాణిస్తూ తన తండ్రి చనిపోయి ప్రేతమయిన వృక్షం క్రిందనే నిద్రకోసం నిలబడ్డాడు. అక్కడే అతడు సేదదీర్చుకొని, సంధ్యోపాసన చేసి భగవద్గీత

మూడవ అధ్యాయం [కర్మయోగం] పఠించాడు. ఆ సమయంలో ఆకాశం నుండి ఒక భయంకరమైన శబ్దం వినిపించింది. పైకి చూశాడు. భయంకరాకారంతో తండ్రి. తండ్రికి దగ్గరగానే ఆకాశంలో ఒక దివ్యవిమానం. దానికి వ్రేలాడుతున్న అనేక క్షుద్రఘంటలు. వాని కాంతికి అన్నివైపులా వెలుగులు. ఈ దృశ్యం చూచి అతని మనోవ్యథ కొంత తీరింది. ఆ విమానమెక్కిన తండ్రికి అద్భుతమైన దివ్యరూపం ప్రాప్తించింది. తండ్రి పీతాంబరాలు ధరించాడు. మునిజనులు అతనిని స్తుతిస్తున్నారు. పుత్రుడాయనకు నమస్కరించి ఆశీస్సులు పొందాడు.

తరువాత తండ్రిని వృత్తాంత మంతా అడిగాడు. తండ్రి ఇలా చెప్పనారంభించాడు. "కుమారా! నీవు భగవత్ ప్రేరణచే గీతలోని తృతీయాధ్యాయాన్ని పఠించావు. అది విని నేను సమస్త కర్మబంధాల నుండి, ఈ ప్రేతాత్మ నుండి విముక్తి పొందాను. చాల సంతోషం. ఇక నీవు ఇంటికి వెళ్ళు. ఎందుకంటే, నీవు కాశీకి వెళ్ళదలచిన ప్రయోజనం ఈ సమయంలో ఇక్కడే తృతీయాధ్యాయ పఠనం వల్ల లభించింది." అన్నాడు. తండ్రి మాటలు విని పుత్రుడు "తండ్రీ! నాకేదైన మేలు కలిగించే ఒక ఉపదేశాన్ని అనుగ్రహించండి. ఇంకా నేను చేయుగలమహత్తర కార్యమేదయిన ఉంటే సెలవియ్యండి." అని కోరాడు. అంతట తండ్రి "పుణ్యాత్మా! నీవు ఈ పఠనాన్ని మరొకసారి సాగించాలి. నేను గావించిన పాపకర్మలనే నా సోదరుడు కూడ ఆచరించాడు. అందుచేత అతడు ఘోరనరకంలో పడి ఉన్నాడు. నీ వల్ల అతడు కూడ ఉద్ధరింప బడాలి. అలాగే మన వంశంలోని పూర్వీకులు ఎంతమంది నరకంలో ఉన్నారో అంతమందికి మోక్షం సిద్ధించాలి. ఇది నా కోరిక. నా కోసం నీవు గావించిన ఈ అనుష్ఠానం ఇతరులకోసం కూడ ఆచరించడం మంచిది. ఆ పుణ్యం వల్ల నా పూర్వీకులందరు నరక యాతనల నుండి విముక్తులై అనతికాలంలోనే శ్రీమహావిష్ణువు యొక్క సన్నిధికి చేరుకుంటారు" అని చెప్పాడు తండ్రి.

"అయ్యా! మీ కోరికమేరకు సమస్తజీవుల నరక బాధలు తొలగి పోవులకు భగవద్గీత మూడవ అధ్యాయాన్ని మళ్ళీ మళ్ళీ చదువుతాను."

అని కుమారుడు చెప్పగా 'తథాస్తు. నీకు శుభమగుగాక! నాకు అత్యంత ప్రియమయిన కార్యం సిద్ధించింది." అంటూ తండ్రి పుత్రునాశీర్వదించి విష్ణులోకం చేరుకొన్నాడు.

కౌశికుడు తిరిగి జనస్థానం వచ్చి శ్రీకృష్ణభగవానుని సుందరమందిరంలో కూర్చొని, తండ్రి ఆదేశానుసారం గీత మూడవ అధ్యాయాన్ని మరల మరల పఠించాడు. ఆ పుణ్యఫలాన్ని ధారపోసి, నరక జీవులకు విముక్తి కలిగించుటకు ప్రయత్నించాడు. ఇంతలో విష్ణుదూతలు నరక వాసులను విడిపించడానికి యముని వద్దకు వెళ్ళారు. యముడుకుశల ప్రశ్నలతో వారిని సత్కరించాడు. వారు ఆనందంతో సత్కారాలు స్వీకరించిన తరువాత వారు వచ్చిన కారణం అడిగాడు పితృలోకపతి యమధర్మరాజు.

"యమరాజా! శేషశయ్యపై సుఖంగా పరుండే మా విష్ణుమూర్తులవారు మీకోసం మాచే ఒక సందేశం పంపారు. మీ కుశలము కనుక్కొన్న తరువాత, నరకంలో ఉన్న సమస్త ప్రాణులను విడిచిపెట్టు వలసినదిగా తెలుపమన్నారు" అని చెప్పారు దూతలు.

మహాతేజస్వి యైన విష్ణుమూర్తి ఆదేశాన్ని శిరసావహించి మన్నించి, యముడు ఆలోచింప సాగాడు. ఆదేశానుసారం మహోన్మత్తులైనా, ఆ నరకవాసుల నందరిని విడిచిపెట్టి, వారితోపాటు తానుకూడ విష్ణుమూర్తి సన్నిధికి, క్షీరసాగరానికి వచ్చాడు. క్షీరసాగరంలో కోటి ఆదిత్యుల తేజస్సు కలిగి, నీలోత్పలసమాన శ్యామసుందరుడు, లోకనాథుడు, జగద్గురువు అయిన శ్రీహరిని చూచాడు. భగవంతుని దివ్యతేజస్సు వల్ల శేషనాగుని శిరస్సుపైన మణులు మరింత దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నాయి. ఆయన చాల ఆనందంగా ఉన్నాడు. ఆయన హృదయం ప్రసన్నతతో నిండి వుంది. భగవతి లక్ష్మీదేవి సరసామృత వచనాలతో ప్రేమపూర్వకముగా ఆయనను సేవిస్తున్నది. నలువైపుల యోగి జనులు నిశ్చలధ్యానంతో కీర్తిస్తున్నారు. దేవేంద్రుడు తన శత్రువులపై విజయం సాధించుటకు ఆయనను స్తోత్రం చేస్తున్నాడు. భగవంతుడు సంతుష్టుడై యున్న

కారణంగా సమస్త జీవులలో ఆనందంగో చరిస్తోంది. జీవులలో ఎవరు యోగసాధన ద్వారా అధికపుణ్యం సంపాదిస్తారో వారందరిపై విష్ణుమూర్తి ఒకేసారి తన కృపాదృష్టిని ప్రసరిస్తాడు. అయన తన స్వరూపమే అయిన అఖిలచరాచర జగత్తును ఆనందపూర్వకమయిన దృష్టితో ఆమోదిస్తున్నాడు, శేషనాగుని ప్రభలచే వెలుగొందుచు, దివ్యమంగళ విగ్రహాన్ని ధరించి, సర్వవ్యాపకుడై, నీలోత్పలం వంటి శ్యామలవర్ణం కల్గిన శ్రీహరి వెన్నెల విరిసిన ఆకాశం వలె విరాజిల్లుతున్నాడు. ఇట్టి పరమాత్మను దర్శించుకొని యముడీ విధంగా స్తుతింప సాగాడు. "అఖిలాండకోటి బ్రహ్మాండ నిర్మాతలైన పరమేశ్వరా! మీ అంతఃకరణం ఎంతో నిర్మలమైనది, మీ ముఖతః వేదాలు ఆవిర్భవించాయి. తామే విశ్వస్వరూపులు. దానిని సృష్టించిన బ్రహ్మస్వరూపులును మీరే. మీకు వందనములు. బలసత్త్వాల వలన మీరు అజేయులు. దేవదానవుల అభిమాన గర్వాన్ని అణచివేసిన మీకు నమస్కారములు. స్థితికోసం సత్త్వమయమైన శరీరం ధరించి, విశ్వానికంతకు ఆధారభూతులై, సర్వవ్యాపులయిన మీకు నమస్కారము. సమస్త దేహధారుల పాతకాలను పటాపంచలు చేసే పరమాత్మయైన మీకు నా ప్రణామాలు. ఫాలనేత్రాన్ని కొద్దిపాటిగా తెరచినా, సమస్త జగత్తు దహింపబడే మీ శక్తికి జోహారులు. సమస్త ప్రపంచానికి గురువు, ఆత్మ, మహేశ్వరులు మీరే. అందుచే సమస్త భక్తజనులకు ముక్తి మీ అనుగ్రహం వల్లనే లభిస్తుంది. మాయామేయమయిన ఈ సమస్త విశ్వంలోను వ్యాపించియుండి కూడ, మీకు మాయవలన కాని, దాని నుండి పుట్టిన వికారముల వలన కాని, ఏ మాత్రము మార్పు కలుగదు. మాయ- మాయాగుణాల మధ్యన ఉండి కూడ మీరు వాని ప్రభావానికి లోనుకారు. మీ మహిమలు అనంతములు. వాటి వర్ణన ఎట్లు సంభవము? అందుచేత ఇకనేను మౌనంగా ఉండడం మంచిది."

అని ఈ విధంగా స్తుతించి, యముడుచేతులు జోడించి, జగద్గురూ! తమ ఆదేశానుసారం ఈ జీవులందరిని (వారు సద్గుణ రహితు

అయినప్పటికి) నేను విడిచి పెట్టాను. ఇప్పుడు నేను చేయవలసిన కార్యమేదైన ఉన్నచో అనుగ్రహించండి." అని వేడుకొన్నాడు. యముని మాటలాలకించి, మధుసూదనుడు అమృతరస పరిప్లావితములైన మేఘ గంభీరవాక్కులతో "యమధర్మరాజా! నీవు అందరియెడ సమవర్తివై లోకులనందరిని పాపాల నుండి ఉద్ధరింపుము. దేహధారులందరి భారాన్ని నీకప్పగించి ఇకనేను నిశ్చింతగా ఉంటాను. అందుచేత నీవు నీ లోకానికి పోయి నీ కార్యములను నిర్వహించుకో." అని పలికాడు. ఈ విధంగా చెప్పి భగవానుడు కూడ అంతర్ధానం చెందాడు. యముడు యమలోకానికి వెళ్ళాడు. అనంతరం ఆ బ్రాహ్మణుడు తన కులంలోని వారినే కాక నరకంలో పడి మ్రగ్గుతున్న జీవుల నందరిని ఉద్ధరించి తాను కూడ దేవవిమాన మధిరోహించి శ్రీ విష్ణుధామాన్ని చేరుకొన్నాడు.

"ఇది భగవద్గీత తృతీయాధ్యాయ మాహాత్మ్యము" - దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వివరించాడు.

* * *

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

# అథ తృతీయోఽధ్యాయః - కర్మయోగః

## అర్జున ఉవాచ

జ్యాయసీ చేత్ కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన ।
తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ ॥ 1 ॥

వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే ।
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహమాప్నుయామ్ ॥ 2 ॥

## శ్రీ భగవానువాచ

లోకేఽస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ ।
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ ॥ 3 ॥

న కర్మణామనారంభాన్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే ।
న చ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి ॥ 4 ॥

న హి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్ ।
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః ॥ 5 ॥

కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్ ।
ఇంద్రియార్థాన్ విమూఢాత్మా మిథ్యాచారః స ఉచ్యతే ॥ 6 ॥

యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున ।
కర్మేంద్రియైః కర్మయోగమసక్తః స విశిష్యతే ॥ 7 ॥

నియతం కురు కర్మ త్వం కర్మ జ్యాయో హ్యకర్మణః ।
శరీరయాత్రాఽపి చ తే న ప్రసిద్ధ్యేదకర్మణః ॥ 8 ॥

యజ్ఞార్థాత్ కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబంధనః ।
తదర్థం కర్మ కౌంతేయ ముక్తసంగః సమాచర ॥ 9 ॥

సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।
అనేన ప్రసవిష్యధ్వమేష వోఽస్త్విష్టకామధుక్ ॥ 10 ॥

దేవాన్ భావయతానేన తే దేవా భావయంతు వః ।
పరస్పరం భావయంతః శ్రేయః పరమవాప్స్యథ ॥ 11 ॥

ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః ।
తైర్దత్తానప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః ॥ 12 ॥

యజ్ఞశిష్టాశినః సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః ।
భుంజతే తే త్వఘం పాపా యే పచంత్యాత్మకారణాత్ ॥ 13 ॥

అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్నసంభవః ।
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః ॥ 14 ॥

కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్ ।
తస్మాత్ సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్ ॥ 15 ॥

ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయతీహ యః ।
అఘాయురింద్రియారామో మోఘం పార్థ స జీవతి ॥ 16 ॥

యస్త్వాత్మరతిరేవ స్యాదాత్మతృప్తశ్చ మానవః ।
ఆత్మన్యేవ చ సంతుష్టః తస్య కార్యం న విద్యతే ॥ 17 ॥

నైవ తస్య కృతేనార్థో నాకృతేనేహ కశ్చన ।
న చాస్య సర్వభూతేషు కశ్చిదర్థవ్యపాశ్రయః ॥ 18 ॥

తస్మాదసక్తః సతతం కార్యం కర్మ సమాచర ।
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః ॥ 19 ॥

కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః ।
లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి ॥ 20 ॥

యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనః ।
స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే ॥ 21 ॥

న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన ।
నానవాప్తమవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి ॥ 22 ॥

యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతంద్రితః ।
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః ॥ 23 ॥

ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మ చేదహమ్ ।
సంకరస్య చ కర్తా స్యాముపహన్యామిమాః ప్రజాః ॥ 24 ॥

సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత ।
కుర్యాద్విద్వాంస్తథాసక్తః చికీర్షుర్లోకసంగ్రహమ్ ॥ 25 ॥

న బుద్ధిభేదం జనయేదజ్ఞానాం కర్మసంగినామ్ ।
జోషయేత్ సర్వకర్మాణి విద్వాన్ యుక్తః సమాచరన్ ॥ 26 ॥

ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః ।
అహంకారవిమూఢాత్మా కర్తాఽహమితి మన్యతే ॥ 27 ॥

తత్త్వవిత్తు మహాబాహో గుణకర్మవిభాగయోః ।
గుణా గుణేషు వర్తంత ఇతి మత్వా న సజ్జతే ॥ 28 ॥

ప్రకృతేర్గుణసమ్మూఢాః సజ్జంతే గుణకర్మసు ।
తానకృత్స్నవిదో మందాన్ కృత్స్నవిన్న విచాలయేత్ ॥ 29 ॥

మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా ।
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః ॥ 30 ॥

యే మే మతమిదం నిత్యమనుతిష్ఠంతి మానవాః ।
శ్రద్ధావంతోఽనసూయంతో ముచ్యంతే తేఽపి కర్మభిః ॥ 31 ॥

యే త్వేతదభ్యసూయంతో నానుతిష్ఠంతి మే మతమ్ ।
సర్వజ్ఞానవిమూఢాంస్తాన్ విద్ధి నష్టానచేతసః ॥ 32 ॥

సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతేః జ్ఞానవానపి ।
ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కిం కరిష్యతి ॥ 33 ॥

ఇంద్రియస్యేంద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ ।
తయోర్న వశమాగచ్ఛేత్ తౌ హ్యస్య పరిపంథినౌ ॥ 34 ॥

శ్రేయాన్స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః ॥ 35 ॥

అర్జున ఉవాచ

అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః ।
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః ॥ 36 ॥

శ్రీ భగవానువాచ

కామ ఏష క్రోధ ఏష రజోగుణసముద్భవః ।
మహాశనో మహాపాప్మా విద్ధ్యేనమిహ వైరిణమ్ ॥ 37 ॥

ధూమేనావ్రియతే వహ్నిః యథాఽదర్శో మలేన చ ।
యథోల్బేనావృతో గర్భః తథా తేనేదమావృతమ్ ॥ 38 ॥

ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా ।
కామరూపేణ కౌంతేయ దుష్పూరేణానలేన చ ॥ 39 ॥

ఇంద్రియాణి మనో బుద్ధిరస్యాధిష్ఠానముచ్యతే ।
ఏతైర్విమోహయత్యేష జ్ఞానమావృత్య దేహినమ్ ॥ 40 ॥

తస్మాత్త్వమింద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ ।
పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్ ॥ 41 ॥

ఇంద్రియాణి పరాణ్యాహుః ఇంద్రియేభ్యః పరం మనః ।
మనసస్తు పరా బుద్ధిః యో బుద్ధేః పరతస్తు సః ॥ 42 ॥

ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మానమాత్మనా ।
జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్ ॥ 43 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
కర్మయోగో నామ తృతీయోఽధ్యాయః ॥3॥

* * *

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-చతుర్థాధ్యాయ మాహాత్మ్యము

"ప్రియా! నేను నీకిప్పుడు నాల్గవ అధ్యాయం యొక్క మాహాత్మ్యాన్ని వినిపిస్తాను. విను.

గంగానది తీరంలో వారణాశి (కాశీ) అనే ఒక ప్రసిద్ధ నగరం ఉన్నది. అక్కడ శ్రీవిశ్వనాథుని ఆలయంలో భరతుడను పేరుగల యోగనిష్ఠాగరిష్ఠు డుండేవాడు. అతడు ఆత్మచింతన తత్పరుడు. ప్రతి నిత్యం భగవద్గీత నాల్గవ అధ్యాయం [జ్ఞానకర్మ సన్న్యాస యోగాన్ని] పఠిస్తూ ఉండేవాడు. ఆ అభ్యాసం వల్ల ఆయన యొక్క మనస్సు విశుద్ధమూ నిర్మలముగా ఉండేది. ఆయన శీతోష్ణ సుఖదుఃఖాది ద్వంద్వాలకు అతీతుడు. ఒక సమయంలో ఆ తపోధనుడు కాశీపట్టణం చుట్టుప్రక్కల ఉండే దేవతలను దర్శించుకొనే నిమిత్తం నగరం నుండి బయలు దేరాడు. అక్కడ రెండు రేగుచెట్లున్నాయి. వాని క్రింద ఆయన విశ్రాంతి తీసుకొంటున్నాడు. ఒక చెట్టు నీడలో శిరస్సు, రెండవ చెట్టు మొదలు కాళ్ళు పెట్టుకొని విశ్రమించాడు. ఆయన లేచి వెళ్ళిపోయిన తరువాత అయిదారురోజుల్లోనే ఆ రెండు చెట్లు కూడ పూర్తిగా ఎండిపోయాయి. ఆకులు కొమ్మలు కూడ రాలిపోయాయి. అనంతరం ఆ రెండు చెట్లు ఒక బ్రాహ్మణోత్తముని ఇంట కన్యలుగా జన్మించాయి.

ఆ పిల్లలిద్దరూ ఏడెనిమిది సంవత్సరాల వయసు వచ్చిన తరువాత ఒకనాడు దూరదేశాల నుండి సంచారం చేస్తూ అటుకు వచ్చిన భరతమునిని చూచారు. ఆయనను చూస్తూనే పాదాలమీద వ్రాలిపోయారు. 'ఓ మహర్షీ! మీ దయవలన మేమిద్దరం ఉద్ధరింపబడినాము. మాకు వృక్షరూపాలు పోయి మానవరూపాలు లభించాయి,' అన్నారు. వాళ్ళు అలా అంటూంటే, మహర్షికి ఆశ్చర్యం కలిగింది. "కన్యలారా!

మీరు ఎప్పుడు ఎలాగ మీకు ముక్తి కలిగించారు? మీరు వృక్షాలుగా ఎలా అవతరించారు? ఎక్కడ? అసలు ఆ సంగతే నాకు గుర్తు లేదు. వివరించి తెల్పండి. అన్నాడాయన.

వారు తమకు వృక్షరూపం ఎలా వచ్చిందో చెప్పనారంభించారు—

"మునీశ్వరా! గోదావరీ నదీతీరములో 'ఛిన్నపాపము' అనే పేరుగల ఒక ఉత్తమమైన తీర్థముంది. అది మానవులకు పుణ్యప్రదము, పవిత్రతకు అది ప్రాణం. ఆ తీర్థంలో సత్యతపుడు అనే పేరు గల మహర్షి కఠోరమయిన తపస్సు చేస్తున్నాడు. ఆయన గ్రీష్మకాలంలో ప్రచండాగ్ని మధ్యంలోను, వర్షాకాలంలో తన శిరస్సుపై వేగంగా పడుతున్న సెలయేళ్ళక్రింద, శీతాకాలంలో చల్లని నీటి మధ్యన ఉండి భయంకరమైన తపస్సు చేస్తూ ఉండేవాడు. అందుచేత ఆయన తల వర్షాకాలంలో ఎప్పుడూ తడిగానే ఉండేది. శీతకాలంలో శరీరం ఎప్పుడూ రోమాంచ స్థితిలోనే ఉండేది. సర్వకాల సర్వావస్థలలోను ఆయన పవిత్రుడే. నియమానుసారం తపస్సు నాచరించి, ఇంద్రియాలను తన వశంలో నుంచుకొని, ప్రశాంత చిత్తుడై ఆయన సదా అంతరాత్మతో విహరిస్తూ ఉండేవాడు. ఆయన తన విద్వత్తునకు తగినట్లు చేసే వ్యాఖ్యానాన్ని వినడానికి బ్రహ్మదేవుడు ప్రతిరోజు ఆయన వద్దకు వచ్చి నమస్కరించి, కూర్చునేవాడు. ఆయనను తన సందేహాలడిగి తెలుసుకొనే వాడు. అందుచేత బ్రహ్మగారంటే ఆయనకు ఏ భయమూ లేదు. ఒక్కొక్కసారి బ్రహ్మగారు వచ్చే సరికి కూడ ఆయన తపస్సు పూర్తయేది కాదు. పరమాత్మయందు నిరంతరం తన మనసు లగ్నం చేయడం వల్ల ఆయన తపశ్శక్తి మరింత వృద్ధి పొందుతూ వచ్చింది. ఈ సత్యతపమహర్షి జీవన్ముక్తిని పొందితే తన ఇంద్రపదవికే ముప్పు వస్తుందని భావించి దేవేంద్రుడు ఆయన తపస్సునకు అనేక విధాల విఘ్నాలు కల్గించాడు. మేము అప్పుడు దేవేంద్రుని కొలువులో అప్సరసలుగా ఉండేవాళ్ళము. ఇంద్రుడు మమ్మిద్దర్ని పిలిచి, 'మీరు ఆ తపస్వియొక్క ఏకాగ్రతకు భంగం కల్గించాలి. అందువల్ల అతని తపస్సు

పన్నాం కావాలి. వాడు నన్ను ఇంద్రపదవి నుండి తప్పించి, ఆ పదవిని తాను పొంది సకల స్వర్గ భోగాలు అనుభవించాలని చూస్తున్నాడు. వెళ్ళండి.' అని ఆదేశించాడు."

ఇంద్రుని ఆదేశాన్ని పాటించక తప్పదు కదా! మేమిద్దరం గోదావరీ తీరం చేరి, ఆయన తపస్సు చేస్తున్న ప్రదేశం సమీపించాము. గంభీరంగా ప్రయోగింపబడుతున్న మృదంగధ్వనులు, మృదుమధురంగా సాగుతున్న వేణుగానం - వీని మధ్య ఇతర అప్సరకన్యలతోపాటు గానం ప్రారంభించాము. ఇంతేకాదు. ఆ యోగీశ్వరుని మా వశంలోనికి తెచ్చుకొనుటకు మేము సప్తతాళలయ బద్ధంగా నృత్యం కూడ చేయసాగాము. మధ్యమధ్యలో ఒయ్యారముగా మాపయ్యెదలు కూడ జారుతూ ఉండేవి. మత్తెక్కించే కామ వికారం ఆ మునికి కలిగించాలని మేమిద్దరం మా ప్రయత్నమంతా చేశాము. కాని నిర్వికార చిత్తుడయిన ఆముని మా చేష్టలకు ఎంత మాత్రం లొంగిరాలేదు. పైగా క్రోధాతిరేకంతో కమండలంలోని నీళ్ళు చేతిలో పోసికొని మామీద చల్లి, "దాసీ! మీ రిద్దరూ నా తపస్సునకు భంగం కల్గింప చూచారు. కాబట్టి ఈ గోదావరీ తీరంలోనే రేగుచెట్లుయి పడి ఉండండి." అని శపించాడు. మేము భక్తితో వణికి పోయాం. ఆ మహర్షినే ప్రార్థించాము. "మహాత్మా! మేము పరాధీనలం కదా! కావున మావలన జరిగిన దోషాన్ని మన్నించి, మమ్ము క్షమించండి." అని వేడుకొన్నాము. పవిత్రాత్ముడయిన ఆ ముని శాంతించి, ప్రసన్నుడై మాకు శాపావసానం అనుగ్రహించాడు. "ఇక్కడకు భరతముని వచ్చినప్పుడు, మీ నీడన విశ్రమించినప్పుడు మీ శాపం తొలగిపోతుంది. తరువాత మీరు మానవలోకంలో పాపలై జన్మిస్తారు. మీకు పూర్వజన్మజ్ఞానం కూడ ఉంటుంది." అని సెలవిచ్చాడు.

మహాత్మా! అలా మేమిద్దరం వృక్షాలుగా అవతరించాము. ఆ సమయంలో మీరు వచ్చి మానీడన విశ్రమించి, భగవద్గీతలోని నాల్గవ అధ్యాయాన్ని జపించారు. అందువల్ల మేము ఉద్ధరింప బడినాము.

మేము మీకు కృతజ్ఞతలతో కూడిన ప్రణామాలర్పించుకొంటున్నాము. మీరు మమ్ము కేవలం శాపం నుండే కాదు. ఈ భయంకరమయిన ప్రపంచం నుండి కూడ గీతా చతుర్థాధ్యాయ పఠనం వల్ల విముక్తి కలిగించారు." అన్నారు ఆ కన్యలు.

పార్వతీ! ఈ విధంగా ఆ కన్యలు చెప్పగా విని, ముని ఎంతో ప్రసన్నుడై వారి పూజలందుకొని ఎలా వచ్చాడో, అలాగే వెళ్ళి పోయాడు. ఆ కన్యలు కూడ ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతిరోజూ భగవద్గీత నాల్గవ అధ్యాయాన్ని చదువుతూ ముక్తి పొందారు.

"ఇది భగవద్గీత చతుర్థాధ్యాయ మాహాత్మ్యము" – దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వివరించారు.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

## అథ చతుర్థోఽధ్యాయః జ్ఞానకర్మసన్న్యాసయోగః

### శ్రీ భగవానువాచ

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్ ।
వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్ ॥ 1 ॥

ఏవం పరంపరాప్రాప్తమిమం రాజర్షయో విదుః ।
స కాలేనేహ మహతా యోగో నష్టః పరంతప ॥ 2 ॥

స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః ।
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్ ॥ 3 ॥

### అర్జున ఉవాచ

అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః ।
కథమేతద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి ॥ 4 ॥

శ్రీ భగవానువాచ

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున ।
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప ॥ 5 ॥

అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్ ।
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా ॥ 6 ॥

యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ ॥ 7 ॥

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ।
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥ 8 ॥

జన్మ కర్మ చ మే దివ్యమేవం యో వేత్తి తత్త్వతః ।
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున ॥ 9 ॥

వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః ।
బహవో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః ॥ 10 ॥

యే యథా మాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహమ్ ।
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః ॥ 11 ॥

కాంక్షంతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః ।
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా ॥ 12 ॥

చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః ।
తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్ ॥ 13 ॥

న మాం కర్మాణి లిమ్పన్తి న మే కర్మఫలే స్పృహా ।
ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే ॥ 14 ॥

ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః ।
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరం కృతమ్ ॥ 15 ॥

కిం కర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః ।
తత్తే కర్మ ప్రవక్ష్యామి యద్‌జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥ 16 ॥

కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః ।
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః ॥ 17 ॥

కర్మణ్యకర్మ యః పశ్యేదకర్మణి చ కర్మ యః ।
స బుద్ధిమాన్ మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్ ॥ 18 ॥

యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః ।
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః ॥ 19 ॥

త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః ।
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః ॥ 20 ॥

నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః ।
శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥ 21 ॥

యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః ।
సమః సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే ॥ 22 ॥

గతసంగస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః ।
యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే ॥ 23 ॥

బ్రహ్మార్పణం బ్రహ్మ హవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ ।
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మసమాధినా ॥ 24 ॥

దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే ।
బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి ॥ 25 ॥

శ్రోత్రాదీనీంద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి ।
శబ్దాదీన్ విషయానన్య ఇంద్రియాగ్నిషు జుహ్వతి ॥ 26 ॥

సర్వాణీంద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే ।
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే ॥ 27 ॥

ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాపరే ।
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః ॥ 28 ॥

అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథాపరే ।
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః ॥ 29 ॥

అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి ।
సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః ॥ 30 ॥

యజ్ఞశిష్టామృతభుజో యాంతి బ్రహ్మ సనాతనమ్ ।
నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ ॥ 31 ॥

ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే ।
కర్మజాన్ విద్ధి తాన్ సర్వానేవం జ్ఞాత్వా విమోక్ష్యసే ॥ 32 ॥

శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప ।
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే ॥ 33 ॥

తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ।
ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః ॥ 34 ॥

యద్‌జ్ఞాత్వా న పునర్మోహమేవం యాస్యసి పాండవ ।
యేన భూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథో మయి ॥ 35 ॥

అపి చేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః ।
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి ॥ 36 ॥

యథైధాంసి సమిద్ధోఽగ్నిః భస్మసాత్కురుతేఽర్జున ।
జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా ॥ 37 ॥

న హి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే ।
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విందతి ॥ 38 ॥

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేంద్రియః ।
జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతిమచిరేణాధిగచ్ఛతి ॥ 39 ॥

అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి ।
నాయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః ॥ 40 ॥

యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్ ।
ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ ॥ 41 ॥

తస్మాదజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసినాత్మనః ।
ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత ॥ 42 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
జ్ఞానకర్మసన్న్యాసయోగో నామ చతుర్థోఽధ్యాయః ॥౪॥

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-పంచమాధ్యాయ మాహాత్మ్యము

పరమశివుడు పార్వతికి అయిదవ అధ్యాయం [కర్మసన్న్యాసయోగం] యొక్క మాహాత్మ్యాన్ని వివరిస్తున్నాడు.

"దేవి! జనులందరు ఎంతో ఆదరముగా చదివే ఈ అధ్యాయ మాహాత్మ్యాన్ని సంక్షిప్తంగా వివరిస్తాను. సావధానముగా ఆలకించుము.

మద్రదేశంలో పురుకుత్సపురం అనే ఒక నగరం ఉన్నది. అక్కడ పింగళుడనే ఒక బ్రాహ్మణుడుండేవాడు. ఆయన వేదపండితులుగా విఖ్యాతి చెందిన కుటుంబంలో జన్మించాడు. కాని తనకులాచార ధర్మాల నన్నిటిని విడచి, వేదాధ్యయనం మాని, మద్దెల వాయించడంలోను, పాటలు – నాట్యాలలోను తన మనసులగ్నం చేశాడు. ఆ కళలో ఆయన చాల పరిశ్రమ చేసి పెద్ద పేరు కూడ పొందాడు. ఆయనకు రాజభవనంలో చోటు లభించింది. ఎప్పుడూ రాజుగారితోనే ఉండేవాడు. క్రమంగా అతని విహారానికి అడ్డు ఆపు లేకుండ పోయింది. స్త్రీల మీదనే ఎల్లప్పుడు అతని మనసు. పరాయిస్త్రీలను రప్పించుకొని వారితో కామకలాపాలలో మునిగి తేలుతూ ఉండేవాడు. ఏకాంతంలో ఉన్న సమయంలో రాజుగారితో ఇతరుల మీద చాడీలు చెబుతూ ఉండేవాడు. పింగళునకు భార్య ఉంది. దానిపేరు అరుణ. అది నీచకులంలో జన్మించింది. కాముకులైన పురుషులతో ఎప్పుడూ కులుకుతూ ఉండాలని దాని కోరిక. అందుకే అది వారికోసం వెదకులాడుతూ ఉండేది. దాని స్వైరవిహారానికి భర్త అవరోధంగా కన్పించాడు. ఒక రాత్రి ఇంటి తలుపులన్నీ మూసి వాని తల నరికేంది. శవాన్ని అక్కడే భూమిలో పాతిపెట్టింది. ఈ విధంగా మరణించిన పింగళకుడు యమలోకం చేరి మహారౌరవాది నరకాలన్నీ చూచి, చివరకు భూలోకంలో ఎక్కువగా జనసంచారం లేని వనంలో ఒక గ్రద్దగా జన్మించాడు.

అయినాకూడ భగందరమనే రోగం వచ్చి తనువు చాలించి, ఘోర నరకాలననుభవించి, భూలోకంలో అదే వనంలో ఒక చిలుకగా అవతరించింది. ఒకరోజున అది గింజవేసుకొంటూ ఆ అడవిలో ఇటుఅటు తిరుగాడుతూ ఉండగా, గ్రద్ద పదునైన గోళ్ళతో దాన్ని బలంగా గీరింది, [గ్రద్దకు చిలుకకు జన్మాంతరవైరం] అయితే చిలుక ప్రాణాలతో తప్పించుకొని ఆయాసపడుతూ వచ్చి, నీళ్ళతో నిండి ఉన్న ఒక మానవకపాలంలో పడి చనిపోయింది. గ్రద్ద కూడ అటువైపు లంఘించింది. ఇంతలో వలవేసి పట్టుకొనే బోయవాళ్ళు దాన్ని బాణాలతో కొట్టారు. పూర్వజన్మలో తన భార్య అయిన అరుణ [చిలుక] ఏ కపాలంలోని నీళ్ళలో పడి చనిపోయిందో అది కూడ అందులోనే పడి మరణించింది. ఆ రెండింటి ఆత్మలను యమదూతలు వారి లోకానికి తీసుకొని వెళ్ళారు. అక్కడ ఆ రెండు జీవులు తమ పూర్వజన్మలలో చేసుకొన్న పాపాలు విని భయకంపితులయ్యాయి. అనంతరం యముడు వాని పాపకర్మల ఫలితం మీద దృష్టి సారించాడు. అయితే మృత్యు సమయంలో అకస్మాత్తుగా తమకు తెలియకనే, కపాలంలోని నీటిలో మునిగి [స్నానం చేసి] నందున, వాటి పాపాలన్నీ నశించాయి. యముడా యిద్దరిని "మీరు కోరుకొన్న లోకాలకు పోయి సుఖంగా కాలం గడపండి" అని ఆజ్ఞాపించాడు. అప్పుడవి తమపాపాలను గుర్తు చేసుకొంటూ యముని చరణాల మీద వ్రాలి "మహానుభావా! మేమిద్దరం కూడ పూర్వజన్మలలో అత్యంత ఘోరమయిన పాపాలనే మూటలు కట్టుకొన్నాము. మేము కోరుకొన్న లోకాలకు మమ్ము పొమ్మన్నారే! దానికి కారణం తెలియ జెప్పండి." అని ప్రార్థించాయి.

సరే, అని ప్రారంభించాడు యముడు.

గంగానదీ తీరంలో వటుడు అను పేరుగల ఒక బ్రహ్మజ్ఞాని ఉండేవాడు. అతడు భగవంతునికి ఏకాంత సేవ చేసేవాడు. అతనికి ఏ మమతలు అనురాగాలులేవు. శాంతుడు, విరక్తుడు. ఎవరి యెడల ద్వేషభావం లేదు. అతడు ప్రతిరోజు భగవద్గీత పంచమాధ్యాయం మాత్రం శ్రద్ధగా జపించేవాడు. అది అతని నియమం. ఆ పుణ్యప్రభావం చేతనే అతడు

శ్రీ మహావిష్ణువు సన్నిధి చేరుకొన్నాడు. ఆ మహాత్ముని యొక్క కపాలంలో నున్నజలంలోనే మీరిద్దరూ మునిగి పవిత్రులయ్యారు. మీ పాపాలన్నీ నశించాయి. అందుచేత మీరిద్దరూ మీకు నచ్చిన లోకాలకు వెళ్ళండి." అన్నాడు.

పార్వతీ! విన్నావు కదా, అందరి యెడల సమభావంతో ప్రవర్తించే యమధర్మరాజు వలన అవి మోక్షకారణం చక్కగా తెలుసుకొన్నవై, సంతోషించి, ఒక దివ్య విమాన మధిరోహించి వారికి నచ్చిన వైకుంఠధామానికి చేరుకొన్నాయి.

"ఇది భగవద్గీత పంచమాధ్యాయ మాహాత్మ్యము" - దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ, వివరించారు.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

## అథ పంచమోఽధ్యాయః - కర్మసన్న్యాసయోగః

అర్జున ఉవాచ

సన్న్యాసం కర్మణాం కృష్ణ పునర్యోగం చ శంససి ।
యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్ ॥ 1 ॥

శ్రీభగవానువాచ

సన్న్యాసః కర్మయోగశ్చ నిఃశ్రేయసకరావుభౌ ।
తయోస్తు కర్మసన్న్యాసాత్ కర్మయోగో విశిష్యతే ॥ 2 ॥

జ్ఞేయః స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాంక్షతి ।
నిర్ద్వంద్వో హి మహాబాహో సుఖం బంధాత్ప్రముచ్యతే ॥ 3 ॥

సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదంతి న పండితాః ।
ఏకమప్యాస్థితః సమ్యగుభయోర్విందతే ఫలమ్ ॥ 4 ॥

యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే ।
ఏకం సాంఖ్యం చ యోగం చ యః పశ్యతి స పశ్యతి ॥ 5 ॥

సన్న్యాసస్తు మహాబాహో దుఃఖమాప్తుమయోగతః ।
యోగయుక్తో మునిర్బ్రహ్మ నచిరేణాధిగచ్ఛతి ॥ 6 ॥

యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియః ।
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే ॥ 7 ॥

నైవ కించిత్ కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్ ।
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్ ॥ 8 ॥

ప్రలపన్ విసృజన్ గృహ్ణన్నున్మిషన్ నిమిషన్నపి ।
ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతి ధారయన్ ॥ 9 ॥

బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వా కరోతి యః ।
లిప్యతే న స పాపేన పద్మపత్రమివాంభసా ॥ 10 ॥

కాయేన మనసా బుద్ధ్యా కేవలైరింద్రియైరపి ।
యోగినః కర్మ కుర్వంతి సంగం త్యక్త్వాత్మశుద్ధయే ॥ 11 ॥

యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతిమాప్నోతి నైష్ఠికీమ్ ।
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే ॥ 12 ॥

సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ ।
నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్ న కారయన్ ॥ 13 ॥

న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః ।
న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే ॥ 14 ॥

నాదత్తే కస్యచిత్పాపం న చైవ సుకృతం విభుః ।
అజ్ఞానేనావృతం జ్ఞానం తేన ముహ్యంతి జంతవః ॥ 15 ॥

జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః ।
తేషామాదిత్యవద్ జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్ ॥ 16 ॥

తద్బుద్ధయస్తదాత్మానః తన్నిష్ఠాస్తత్పరాయణాః ।
గచ్ఛంత్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః ॥ 17 ॥

విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।
శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః ॥ 18 ॥

ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః ।
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్ బ్రహ్మణి తే స్థితాః ॥ 19 ॥

న ప్రహృష్యేత్ ప్రియం ప్రాప్య నోద్విజేత్ ప్రాప్య చాప్రియమ్ ।
స్థిరబుద్ధిరసంమూఢో బ్రహ్మవిద్బ్రహ్మణి స్థితః ॥ 20 ॥

బాహ్యస్పర్శేష్వసక్తాత్మా విందత్యాత్మని యత్సుఖమ్ ।
స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖమక్షయమశ్నుతే ॥ 21 ॥

యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే ।
ఆద్యంతవంతః కౌంతేయ న తేషు రమతే బుధః ॥ 22 ॥

శక్నోతీహైవ యః సోఢుం ప్రాక్శరీరవిమోక్షణాత్ ।
కామక్రోధోద్భవం వేగం స యుక్తః స సుఖీ నరః ॥ 23 ॥

యోఽంతఃసుఖోఽంతరారామః తథాంతర్జ్యోతిరేవ యః ।
స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోఽధిగచ్ఛతి ॥ 24 ॥

లభంతే బ్రహ్మనిర్వాణమ్ ఋషయః క్షీణకల్మషాః ।
ఛిన్నద్వైధా యతాత్మానః సర్వభూతహితే రతాః ॥ 25 ॥

కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్ ।
అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్ ॥ 26 ॥

స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాన్ చక్షుశ్చైవాంతరే భ్రువోః ।
ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యంతరచారిణౌ ॥ 27 ॥
యతేంద్రియమనోబుద్ధిః మునిర్మోక్షపరాయణః ।
విగతేచ్ఛాభయక్రోధో యః సదా ముక్త ఏవ సః ॥ 28 ॥

భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్ ।
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాంతిమృచ్ఛతి ॥ 29 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
కర్మసన్న్యాసయోగో నామ పంచమోఽధ్యాయః ॥5॥

* * *

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-షష్ఠాధ్యాయ మాహాత్మ్యము

పరమేశ్వరుడు వివరిస్తున్నాడు:-

"ఓ పార్వతీ! ఇక ఆరవ అధ్యాయం యొక్క మాహాత్మ్యం బోధిస్తాను. వినుము. దానివల్ల మానవులకు ముక్తి చాల సులభంగా లభిస్తుంది.

గోదావరి నదీతీరంలో ప్రతిష్ఠానపురం అనే విశాలమయిన పట్టణం ఉంది. అక్కడ నేను పిప్పలేశుడనే పేరుతో విఖ్యాతి చెంది యున్నాను. ఆ పట్టణంలో జానశ్రుతి అను పేరు గల రాజుండేవాడు. అతడు భూమండలంలోని జనులందరికి ప్రియతముడు. అతని ప్రతాపం ప్రచండమైన సూర్యమండల తేజస్సుతో సమానం. ప్రతిరోజు యజ్ఞాలనుండి వచ్చే పొగలు నందనవనంలో కల్పవృక్షం వరకు కూడ వ్యాపించి ఆ వృక్షం నల్లబడింది. ఆ రాజు యొక్క అసాధారణ దానశీలతకు కల్పవృక్షం కూడ సిగ్గుపడేది. ఆయన చేసే యాగాలకు సంబంధించిన పురోడాశము (యజ్ఞాలలో నివేదన చేసే అప్పాలు)ను భుజించుటకు అమితాసక్తులై దేవతలు ఆ పట్టణం విడిచి ఎక్కడకూ వెళ్ళేవారు కాదు. ఆ సమయంలో ఏర్పడిన దాన జలధార, ప్రతాపరూపమయిన ఆయన తేజస్సు, యజ్ఞాల నుండి వచ్చిన పొగ - ఈ మూడింటితో పరిపుష్టమయిన మేఘాలు చక్కగా సమయానికి వర్షించేవి. ఆ రాజు పరిపాలన చేస్తున్నంతకాలం ఈతిబాధలకు ఉపద్రవాలకు చోటులేదు. సర్వత్ర జనులు నీతితో ప్రవర్తించేవారు. ఆయన దిగుడుబావులు, నూతులు, చెరువులు త్రవ్వించి భాగ్యనిధిని ప్రజలకందించే వాడు. ఒక రోజున రాజు యొక్క దానతపయజ్ఞపాలనాదులకు సంతుష్టులై దేవతలందరు ఆయనకు వరాలు ప్రసాదించాలని వచ్చినారు. తెల్లని ప్రకాశవంతములయిన హంసల రూపాలను ధరించి, వారు

ఆకాశమార్గంలో వస్తున్నాయి. ఆ హంసలు చాలా వేగంగా వస్తూండగానే, పరస్పరం సంభాషించుకొంటున్నాయి. వానిలో భద్రాశ్వం మొదలయిన రెండుమూడు హంసలు మరింత వేగంతో ముందుకు పోతున్నాయి. తమకంటె వెనుకబడియున్న హంసలు "అరే! సోదరా! భద్రాశ్వ! మీరు వేగంగా వెళ్ళిపోతున్నారేమిటి? ఈ మార్గం దుర్గమమయినది కదా? మనమంతా కలిసే వెళ్ళాలి. అదిగో, మీకు కనబడటం లేదా? అక్కడే పుణ్యాత్ముడయిన జానశ్రుతి మహారాజు యొక్క పవిత్ర తేజఃపుంజం అత్యంత స్పష్టంగా ఉన్నది. ఆ తేజస్సులో మీరు భస్మమైపోయే ప్రమాదమున్నది. అందుచేత సావధానంగా కదలండి" అని పిలిచి చెప్పాయి.

ముందు ముందుకు పోవుచున్న భద్రాశ్వాది హంసలు వెనుకబడి పోయిన వానివైపుచూచి, అవహేళన చేస్తూ వాని మాటలు పట్టించుకోకుండ, 'అరే! సోదరా! ఆ జానశ్రుతి మహారాజు తేజస్సు రైక్వుని తేజస్సు కంటె ఎక్కువేమీ కాదులే' అంటూ సాగుతున్నాయి.

అవి జానశ్రుతి మహారాజు భవనానికి కొంతదూరంలో ఉన్నాయి. రాజు భవనం పైఅంతస్తులో ఉండి వాని మాటలను విని, వెంటనే క్రిందికి దిగివచ్చాడు. తన సారథికి కబురంపాడు. "వెళ్ళు. ఆ మహాత్ముడు రైక్వుడు ఎక్కడున్నాడో జాగ్రత్తగా తెలుసుకొని, సగౌరవంగా వెంటనే ఇక్కడకు తీసుకొని రా." అని కొన్ని గుర్తులు చెప్పి ఆజ్ఞాపించాడు. రాజాజ్ఞను పాటించి, మహాఘనే పేరుగల ఆ సారథి వెంటనే నగరం నుండి బయలుదేరాడు. మార్గం తెలుసుకొన్నాడు. ముందుగా, పరమేశ్వరుడు విశ్వనాథునిగా కొలువున్న, ముక్తిదాయినియైన కాశీపట్టణం చేరుకున్నాడు. అక్కడ నుండి కమలాక్షుడయిన శ్రీమహా విష్ణువు సమస్తలోకాలను ఉద్ధరించుటకు గదాధారుడై నిలిచిన గయ చేరుకున్నాడు. ఆ క్షేత్రం శ్రీకృష్ణుని మొదటి నివాసస్థానం, మోక్ష ప్రదాయిని. వేదశాస్త్రాలలో గయ త్రిభువన పతియైన గోవిందుని అవతారస్థానంగా ప్రసిద్ధి కెక్కింది. దేవతలు బ్రహ్మర్షులు మొదలయిన

వారంతా ఆయనను సేవిస్తారు. అది చూచి, మధురకు వెళ్ళాడు. మధురానగరం యమునా నది ఒడ్డున విరాజిల్లుతున్నది. అది అర్ధచంద్రాకారంగా ఉంటుంది. అన్ని తీర్థాలకు అది తలమానికం. పరమానంద సంధాయినియైన ఆ నగరం బహు సుందరమయినది కూడ. గోవర్ధనపర్వతం అక్కడే ఉండడం చేత ఆ నగరశోభ మరింత పెరిగింది. పవిత్ర వృక్షాలు లతలతో నిండిన నగరం అది. అందు 12 వనాలున్నాయి. పరమ పుణ్యమయమయినది. అందరకు మోక్షాన్ని ప్రసాదించే శ్రీకృష్ణపరమాత్మకు ఆధారభూతమయిన నగరమది.

అక్కడ నుండి పశ్చిమదిశగా, తిరిగి ఉత్తరదిశగా ఎంతో దూరం ప్రయాణం చేసిన తరువాత కాశ్మీరపట్టణం కనిపించింది. అక్కడ శంఖ సదృశమయిన కాంతితో గగన తలాన్ని చుంబించే భవనాలు శంకరుని అట్టహాసాన్ని తలపిస్తున్నాయి. అచటి పండితులు ఆలపించే మంత్రాలు, శాస్త్రవాక్యాలు విని మూగవారు కూడ మాటలను పలికే దివ్య శక్తులను పొందుతున్నారు. అక్కడ నిరంతరం యజ్ఞధూమం విస్తరించడం చేత ఆకాశమండలం మేఘ విహీనమై నలుపు వర్ణం కలిగి ఉంటున్నది. అచ్చటి ఉపాధ్యాయుల వద్దకు వచ్చి శిష్యులు సమస్త కళలను స్వతస్సిద్ధంగానే నేర్చుకొంటున్నారు. మాణిక్యేశ్వరుడనే పేరుతో ప్రసిద్ధి కెక్కిన చంద్రశేఖరుడు మానవులకు వరాలను ప్రదానం చేయుటకు అక్కడే నిత్యనివాసియై ఉన్నాడు. కాశ్మీరరాజు మాణిక్యేశ్వరుడు క్షేత్రయాత్రచేసి దిక్కులన్నీ జయించి, రాజులందరిని ఓడించి, అచటి పరమేశ్వరుని నిరంతరం సేవిస్తూ ఉండే వాడు. అప్పటి నుండి అచటి శివుడు మాణిక్యేశ్వరుడయ్యాడు. ఆ శివాలయద్వారం వద్దనే మహాత్ముడైన రైక్వుడు తన శరీరాన్ని గోక్కుంటూ ఒక వృక్షచ్ఛాయలో ఒక బండిమీద కూర్చున్నాడు. తనకు రాజుగారు చెప్పిన ఆనవాళ్ళను బట్టి సారథి రైక్వుని తేలికగానే గుర్తుపట్టాడు. ఆయన వద్దకు చేరి, పాదాభివందనం చేసి, 'అయ్యా! తామెక్కడ నివాసముంటున్నారు? తమ పూర్తినామధేయమేమి? తాము

స్వచ్ఛందంగా ఎప్పటికైనా సంచరించే శక్తి కలవారు. మరి ఇచటనే ఎందుకుంటున్నారు? ఇప్పుడు మీరు ఏమి చేయాలనుకొంటున్నారు?" అని ప్రశ్నించాడు వినయంతో.

సారథి వినయం రైక్వునకు సంతోషం కలిగించింది. కొంతసేపు ఆలోచించి, "నాయనా! మేము పూర్ణమనోరథులమైనా, మాకు ఏ వస్తువూ అవసరం లేదు. అలాగే ఎవరయిన కూడ మామనోవృత్తిని అనుసరించి మాకు పరిచర్యలు చేయటానికి వస్తూ ఉంటారు." అని చెప్పాడు.

సారథి తాను వచ్చిన పనిని మనవి చేసి, నెమ్మదిగా, తన రాజుగారి వద్దకు చేరుకున్నాడు. తాను గ్రహించిన సమాచారాన్ని రాజుగారికి నివేదించాడు. రైక్వుని సందర్శించాలని రాజుగారికి కుతూహలం ఎక్కువైనది. ఆయనను సత్కరించాలనుకొన్నాడు. అనేక ధనకనక వస్తువస్త్ర వాహనాలు, వేయిగోవులు తీసుకొని బయలుదేరాడు. కాశ్మీరమండలానికి ఈ వస్తువులన్నీ మోయాలంటే ఇదే సరియని రెండు కంచరగాడిదలను బండికి కట్టి బహుమతులన్నీ అందులోవేసి మెల్లగా అక్కడకు చేరాడు. ఆయనను చూచి, సాష్టాంగ నమస్కారం చేసి ఎంతో వినయంగా ఆ బహుమతులన్నీ అక్కడ పెట్టాడు. తన పాదాల మీద ఎంతో భక్తితో వ్రాలిన, జానశ్రుతి మహారాజుపై రైక్వుడు మండిపడ్డాడు. "ఓరీ రాజా! నీవు దుష్టుడవు. నీ సంగతి నాకు తెలియదా! ఈ కంచరగాడిదల బండి, ఈ వస్తువులు, ఈ గోవులు – వీటన్నిటితో సహా వెంటనే నీవు ఇక్కడ నుండి వెళ్ళిపో" అని హుంకరించాడు. [ఇవేమీ ఆయనకు అవసరం లేవు కదా] రాజుకు అర్థంకాలేదు. భయంవేసింది. శపిస్తాడేమో ఈయన అని కంగారు పడ్డాడు. అయినా ఆయన పాదపద్మాలను మరొక్కసారి గట్టిగా పట్టుకొని, వినయవిధేయతలతో భక్తిశ్రద్ధలతో "బ్రహ్మర్షి! ఓ మహాత్మా! తాము నా పట్ల ప్రసన్నత పొందండి. అయ్యా! ఇంతటి మాహాత్మ్యం తమకు ఎలా లభించిందో సెలవియ్యండి." అని ప్రార్థించాడు. రైక్వుడు శాంతించి,

"రాజా! నేను ప్రతిరోజూ భగవద్గీత ఆరవఅధ్యాయాన్ని [ధ్యాన ఆత్మసంయమ యోగాన్ని] జపిస్తూ ఉంటాను. అందుచేత నా తేజో రాశి దేవతలకు కూడ సహింపరానిది" అన్నాడు.

అనంతరం బుద్ధిశాలియైన జానశ్రుతి మహారాజు రైక్వుని వల్లనే ధ్యానయోగాన్ని అభ్యాసం చేశాడు. అందువల్ల అతనికి మోక్షం కూడ లభించింది. రైక్వుడు మాణిక్యేశ్వరుని సన్నిధివిడువక మోక్షదాయక మయిన భగవద్గీత ఆత్మసంయమ యోగమును ఆరవ అధ్యాయాన్ని జపిస్తూ పరమానందం పొంద సాగాడు.

హంసరూపధారులై వరాలను ప్రసాదించడానికి వచ్చిన దేవతలందరు ఈ సంఘటన చూచి విస్మితులై స్వర్గలోకానికి కదలిపోయారు. ఎవడు సర్వదా భగవద్గీతలోని ఈ అధ్యాయాన్ని నియమపూర్వకముగా జపిస్తూ ఉంటాడో, అతడు తప్పక విష్ణు స్వరూపాన్నే పొందుతాడు. ఇందులో ఇసుమంత సందేహం కూడ లేదు.

"ఇది భగవద్గీత షష్ఠాధ్యాయ మాహాత్మ్యము" - దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వివరించారు.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

## అథ షష్ఠోఽధ్యాయః - ఆత్మసంయమయోగః

### శ్రీభగవానువాచ

అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః ।
స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్నచాక్రియః ॥ 1 ॥

యం సన్న్యాసమితి ప్రాహుః యోగం తం విద్ధి పాండవ ।
న హ్యసన్న్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన ॥ 2 ॥

ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే ।
యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే ॥ 3 ॥

యదా హి నేంద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే ।
సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢస్తదోచ్యతే ॥ 4 ॥

ఉద్ధరేదాత్మనాత్మానం నాత్మానమవసాదయేత్ ।
ఆత్మైవ హ్యాత్మనో బంధురాత్మైవ రిపురాత్మనః ॥ 5 ॥

బంధురాత్మాత్మనస్తస్య యేనాత్మైవాత్మనా జితః ।
అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్ ॥ 6 ॥

జితాత్మనః ప్రశాంతస్య పరమాత్మా సమాహితః ।
శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానాపమానయోః ॥ 7 ॥

జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః ।
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాంచనః ॥ 8 ॥

సుహృన్మిత్రార్యుదాసీనమధ్యస్థద్వేష్యబంధుషు ।
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధిర్విశిష్యతే ॥ 9 ॥

యోగీ యుఞ్జీత సతతమాత్మానం రహసి స్థితః ।
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః ॥ 10 ॥

శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః ।
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చైలాజినకుశోత్తరమ్ ॥ 11 ॥

తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః ।
ఉపవిశ్యాసనే యుంజ్యాత్, యోగమాత్మవిశుద్ధయే ॥ 12 ॥

సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః ।
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ ॥ 13 ॥

ప్రశాంతాత్మా విగతభీః బ్రహ్మచారివ్రతే స్థితః ।
మనః సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః ॥ 14 ॥

యుఞ్జన్నేవం సదాత్మానం యోగీ నియతమానసః ।
శాంతిం నిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి ॥ 15 ॥

నాత్యశ్నతస్తు యోగోఽస్తి న చైకాంతమనశ్నతః ।
న చాతి స్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున ॥ 16 ॥

యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు ।
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా ॥ 17 ॥

యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే ।
నిఃస్పృహః సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా ॥ 18 ॥

యథా దీపో నివాతస్థో నేంగతే సోపమా స్మృతా ।
యోగినో యతచిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః ॥ 19 ॥

యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా ।
యత్ర చైవాత్మనాత్మానం పశ్యన్నాత్మని తుష్యతి ॥ 20 ॥

సుఖమాత్యంతికం యత్తద్బుద్ధిగ్రాహ్యమతీంద్రియమ్ ।
వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వతః ॥ 21 ॥

యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః ।
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే ॥ 22 ॥

తం విద్యాద్దుఃఖసంయోగవియోగం యోగసంజ్ఞితమ్ ।
స నిశ్చయేన యోక్తవ్యో యోగోఽనిర్విణ్ణచేతసా ॥ 23 ॥

సంకల్పప్రభవాన్ కామాన్ త్యక్త్వా సర్వానశేషతః ।
మనసైవేంద్రియగ్రామం వినియమ్య సమంతతః ॥ 24 ॥

శనైః శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా ।
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చింతయేత్ ॥ 25 ॥

యతో యతో నిశ్చరతి మనశ్చంచలమస్థిరమ్ ।
తతస్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్ ॥ 26 ॥

ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్ ।
ఉపైతి శాంతరజసం బ్రహ్మభూతమకల్మషమ్ ॥ 27 ॥

యుంజన్నేవం సదాత్మానం యోగీ విగతకల్మషః ।
సుఖేన బ్రహ్మసంస్పర్శమత్యంతం సుఖమశ్నుతే ॥ 28 ॥

సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని ।
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః ॥ 29 ॥

యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి ।
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి ॥ 30 ॥

సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః ।
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే ॥ 31 ॥

ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున ।
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః ॥ 32 ॥

అర్జున ఉవాచ

యోఽయం యోగస్త్వయా ప్రోక్తః సామ్యేన మధుసూదన ।
ఏతస్యాహం న పశ్యామి చంచలత్వాత్ స్థితిం స్థిరామ్ ॥ 33 ॥

చంచలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢమ్ ।
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్ ॥ 34 ॥

శ్రీ భగవానువాచ

అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్ ।
అభ్యాసేన తు కౌంతేయ వైరాగ్యేణ చ గృహ్యతే ॥ 35 ॥

అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః ।
వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తుముపాయతః ॥ 36 ॥

అర్జున ఉవాచ

అయతిః శ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః ।
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి ॥ 37 ॥

కచ్చిన్నోభయవిభ్రష్టః ఛిన్నాభ్రమివ నశ్యతి ।
అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణః పథి ॥ 38 ॥

ఏతన్మే సంశయం కృష్ణ ఛేత్తుమర్హస్యశేషతః ।
త్వదన్యః సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే ॥ 39 ॥

శ్రీ భగవానువాచ

పార్థ నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే ।
న హి కల్యాణకృత్ కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి ॥ 40 ॥

ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీః సమాః ।
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే ॥ 41 ॥

అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్ ।
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్ ॥ 42 ॥

తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదేహికమ్ ।
యతతే చ తతో భూయః సంసిద్ధౌ కురునందన ॥ 43 ॥

పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః ।
జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే ॥ 44 ॥

ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః ।
అనేకజన్మసంసిద్ధః తతో యాతి పరాం గతిమ్ ॥ 45 ॥

తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః ।
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున ॥ 46 ॥

యోగినామపి సర్వేషాం మద్గతేనాంతరాత్మనా ।
శ్రద్ధావాన్భజతే యో మాం స మే యుక్తతమో మతః ॥ 47 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
ఆత్మసంయమయోగో నామ షష్ఠోఽధ్యాయః ॥౬॥

* * *

॥ఓం శ్రీ పరమాత్మనే నమః॥

# శ్రీమద్భగవద్గీత-సప్తమాధ్యాయ మాహాత్మ్యము

**పార్వతీ!** నీకిప్పుడు సప్తమాధ్యాయం యొక్క మాహాత్మ్యమును వివరిస్తాను. విను. ఇది వింటే చెవులలో అమృతం పోసినట్లుగా ఉంటుంది. అనుచున్నాడు పరమేశ్వరుడు.

పాటలీపుత్రం అనే దుర్గమమయిన నగరం ఒకటున్నది. దాని పురద్వారాలు చాల ఎత్తయినవి. ఆ నగరంలో 'శంకుకర్ణుడు' అనే బ్రాహ్మణుడు నివసిస్తూ ఉండేవాడు. అతడు వైశ్యవృత్తి ధర్మాన్ని అనుసరించి, వ్యాపారం చేసి ఎంతో ధనం గడించాడు. కాని పితృదేవతలకు ఎప్పుడూ తర్పణాలు వదలలేదు. దేవతలకు పూజలు చేయలేదు. ఎంతసేపు ధనాన్నే ధ్యేయంగా, అందులోనే నిమగ్నుడై, రాజులకు మాత్రం విందులు చేస్తూ ఉండేవాడు. ఒకప్పుడు ఏమి జరిగిందంటే, ఆ బ్రాహ్మణుడు తన నాల్గవ వివాహం చేసుకొనుటకు పుత్రులు, బంధువులతో కలిసి యాత్ర సాగిస్తున్నాడు. మార్గ మధ్యంలో అర్ధరాత్రమైనది. అతడు నిద్రిస్తుండగా ఎక్కడ నుండి వచ్చిందో కాని ఒక పాము అతని చేతిపై కాటు వేసింది. ఏ విధమయిన మణులు, మంత్రాలు మందులు పనిచేయలేదు. అతని ప్రాణరక్షణ అసాధ్యమయింది. కొంతసేపటికి అతని ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. కొంతకాలానికి అతడొక సర్పమై జన్మించాడు. అతనికి పూర్వజన్మస్మృతి పోలేదు. అతని మనసు తాను సంపాదించిన ధనం మీదే ఉంది. తన పూర్వవృత్తాంతాన్ని స్మరించుకొన్నాడు. "నేను నా ఇంటి ఆవరణలో కొన్ని కోట్ల ధనం బంగారం పాతిపెట్టాను. నా పుత్రులకు కూడ తెలియకుండ నేను దాన్ని రక్షించాలి." అనుకొన్నాడు. అయితే, ఈ సర్పజన్మలో అతడు ఉండలేక పోతున్నాడు. ఒకరోజున నిద్రిస్తున్న తనకుమారులందరికి స్వప్నంలో

కనిపించి, తన వృత్తాంతాన్ని తెలియజెప్పాడు. వారిలో మధ్యవాడు నాటి అర్ధరాత్రివేళ ఒక గునపం తీసుకొని తన తండ్రి సర్పంగా ఉన్న పుట్టవద్దకు ఒంటరిగా బయలుదేరాడు. వానికి ధనం పాతిపెట్టబడిన చోటు సరిగా తెలియక పోయినా, ఆ పుట్టలోనే ఉంటుందనుకొని త్రవ్వడం ప్రారంభించాడు. అందులో నుండి ఒక భయంకర సర్పం బుసలు కొట్టుచు బయటకు వచ్చింది "ఓరీ మూర్ఖుడా! ఎవరువానీవు? ఎందుకు వచ్చావు? నా పుట్టను ఎందుకు పెళ్లగిస్తున్నావు? లేక నిన్నెవరయిన పంపించారా? చెప్పు" అన్నది.

"నాన్నగారూ! నేను, మీ కొడుకును, నా పేరు శివ. నాకు రాత్రి వచ్చిన స్వప్నం ఆశ్చర్యం కలిగించింది. అందుచేత ఇక్కడే ధనమంతా దాచిపెట్టబడి ఉంటుందని పుట్టను త్రవ్వుచున్నాను." అన్నాడు కొడుకు.

వాని మాటలు విని. మందహాసంతో ఆ సర్పం 'నీవు నా కొడుకువే అయితే నాకు శీఘ్రంగా ఈ సర్పజన్మ నుండి విముక్తి కలిగించు. అంటే నన్ను సంహరించి కాదు. నేను పూర్వజన్మలో పాతి ఉంచిన ధనాన్ని సంరక్షించడానికే ఈ సర్పజన్మనెత్తాను.' అన్నది.

"తండ్రీ! నేను మీ సర్పజన్మకు ఎలా విముక్తి కలిగించగలను? నా కేదయిన ఉపాయం చెప్పండి. ఎందుచేత నంటే ఇంత రాత్రివేళ అందరిని విడిచిపెట్టి ఒంటరిగా ఇక్కడకు వచ్చాను" అన్నాడు శివ.

"పుత్రా! భగవద్గీతలో అమృతమయమైనది సప్తమాధ్యాయం. [జ్ఞాన విజ్ఞాన యోగం] అది తప్ప మరే తీర్థాలు, దానాలు, తపస్సులు, యజ్ఞాలు, ముక్తిని కలిగించలేవు. గీతలో సప్తమాధ్యాయం మాత్రమే. జరామరణాది సమస్తదుఃఖాలను దూరం చేయగలదు. నాకు శ్రాద్ధం పెట్టే సమయంలో కూడ ఈ సప్తమాధ్యాయాన్ని శ్రద్ధగా పఠించే బ్రాహ్మణునకు పక్కాని భోజనం పెట్టు. దీనివల్ల నిస్సందేహంగా నాకు ముక్తి లభిస్తుంది. నీ శక్తికి తగినట్లుగా ఆ భోజన వేదపండితులయిన

మరికొంతమంది బ్రాహ్మణులకు కూడ చక్కగా భోజనం పెట్టు." అని ఉపాయం చెప్పాడు తండ్రి.

ఆ మాటలు విని పుత్రుడు తండ్రి చెప్పిన దానికంటె చాల శ్రద్ధతో ఎక్కువే చేశాడు. అప్పుడు శంకుకర్ణుడు తన సర్పశరీరాన్ని విడచి దివ్య శరీరాన్ని ధరించి, ధనాన్నంతటిని పుత్రులందరికీ అప్పగించాడు. అయితే, కోట్లకొలది విలువైన ఆ ధనాన్ని చూచి సదాచారులయిన పుత్రులు మిక్కిలి ప్రసన్నులయ్యారు. ధర్మబుద్ధితో దిగుడుబావులు, మఠాలు, చెరువులు, త్రవ్వించి, దేవాలయాలు అన్నసత్రాలు నిర్మించి ఆ ధనాన్ని సద్వినియోగం చేశారు. తరువాత వారంతా కూడ విడువకుండ శ్రీమద్భగవద్గీతలోని సప్తమాధ్యాయాన్ని పఠిస్తూ ఉండేవారు. కొంత కాలానికి వారు కూడ మోక్షం పొందారు.

పార్వతీ! విన్నంత మాత్రానకే సమస్త పాపాలను సంపూర్ణముగా నశింప చేసే భగవద్గీత సప్తమాధ్యాయం యొక్క మాహాత్మ్యాన్ని సంపూర్ణంగా నీకు వినిపించాను. అని తెలియజేశాడు పరమశివుడు.

"ఇది భగవద్గీత సప్తమాధ్యాయ మాహాత్మ్యము" - దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వివరించారు.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

## అథ సప్తమోఽధ్యాయః - జ్ఞానవిజ్ఞానయోగః

### శ్రీభగవానువాచ

మయ్యాసక్తమనాః పార్థ యోగం యుఞ్జన్మదాశ్రయః ।
అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు ॥ 1 ॥

జ్ఞానం తేఽహం సవిజ్ఞానమిదం వక్ష్యామ్యశేషతః ।
యద్జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్యమవశిష్యతే ॥ 2 ॥

మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే ।
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః ॥ 3 ॥

భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ ।
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా ॥ 4 ॥

అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్ ।
జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్ ॥ 5 ॥

ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ ।
అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా ॥ 6 ॥

మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి ధనంజయ ।
మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ॥ 7 ॥

రసోఽహమప్సు కౌంతేయ ప్రభాస్మి శశిసూర్యయోః ।
ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు ॥ 8 ॥

పుణ్యో గంధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ ।
జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు ॥ 9 ॥

బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్ ।
బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్ ॥ 10 ॥

బలం బలవతాం చాహం కామరాగవివర్జితమ్ ।
ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ ॥ 11 ॥

యే చైవ సాత్త్వికా భావా రాజసాస్తామసాశ్చ యే ।
మత్త ఏవేతి తాన్విద్ధి న త్వహం తేషు తే మయి ॥ 12 ॥

త్రిభిర్గుణమయైర్భావైరేభిః సర్వమిదం జగత్ ।
మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్ ॥ 13 ॥

దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా ।
మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే ॥ 14 ॥

న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యంతే నరాధమాః ।
మాయయాపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితాః ॥ 15 ॥

చతుర్విధా భజంతే మాం జనాః సుకృతినోఽర్జున ।
ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ ॥ 16 ॥

తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే ।
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియః ॥ 17 ॥

ఉదారాః సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్ ।
ఆస్థితః స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్ ॥ 18 ॥

బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే ।
వాసుదేవః సర్వమితి స మహాత్మా సుదుర్లభః ॥ 19 ॥

కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యంతేఽన్యదేవతాః ।
తం తం నియమమాస్థాయ ప్రకృత్యా నియతాః స్వయా ॥ 20 ॥

యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి ।
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్ ॥ 21 ॥

స తయా శ్రద్ధయా యుక్తః తస్యారాధనమీహతే ।
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్ ॥ 22 ॥

అంతవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్ ।
దేవాన్ దేవయజో యాంతి మద్భక్తా యాంతి మామపి ॥ 23 ॥

అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యంతే మామబుద్ధయః ।
పరం భావమజానంతో మమావ్యయమనుత్తమమ్ ॥ 24 ॥

నాహం ప్రకాశః సర్వస్య యోగమాయాసమావృతః ।
మూఢోఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్ ॥ 25 ॥

వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున ।
భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన ॥ 26 ॥

ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వంద్వమోహేన భారత ।
సర్వభూతాని సమ్మోహం సర్గే యాంతి పరంతప ॥ 27 ॥

యేషాం త్వంతగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్ ।
తే ద్వంద్వమోహనిర్ముక్తా భజంతే మాం దృఢవ్రతాః ॥ 28 ॥

జరామరణమోక్షాయ మామాశ్రిత్య యతంతి యే ।
తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమధ్యాత్మం కర్మ చాఖిలమ్ ॥ 29 ॥

సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః ।
ప్రయాణకాలేఽపి చ మాం తే విదుర్యుక్తచేతసః ॥ 30 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
జ్ఞానవిజ్ఞాన యోగో నామ సప్తమోఽధ్యాయః ॥౭॥

* * *

|| ఓం శ్రీ పరమాత్మనే నమః ||

# శ్రీమద్భగవద్గీత-అష్టమాధ్యాయ మాహాత్మ్యము

దేవీ! నేనిప్పుడు అష్టమాధ్యాయం యొక్క మాహాత్మ్యాన్ని తెలియజేస్తున్నాను. దీనిని వినడం వల్ల నీ మనస్సు ఎంతో ప్రసన్నమవుతుంది. విను అని చెప్పనారంభించాడు శివుడు.

దక్షిణదేశంలో 'ఆమర్దకపురం' అనే ప్రసిద్ధమైన నగరం ఉండేది. అక్కడ భావశర్మ అనే బ్రాహ్మణుడొకడుండే వాడు. అతడొక వేశ్యను భార్యగా చేసుకొన్నాడు. అంతేకాక మద్యమాంసాది సేవనం, దొంగతనం, వ్యభిచారం, వేట మొదలయిన వ్యసన లోలుడు. వాని స్వభావం భయంకరమైనది. వాని మనస్సులో చాల చాల కోరికలుండేవి. ఒకనాడు కల్లు త్రాగే వాళ్ళంతా ఒకచోట గుమిగూడారు. వారితోపాటు భావశర్మ కూడ పీకవరకు తాటికల్లు సేవించాడు. శరీరమంతకు మైకమెక్కింది. తరువాత విపరీతమయిన అజీర్ణరోగం పట్టుకొంది. ఆ పాపాత్ముడు కొన్ని రోజులకు కాలవశాన మరణించి, ఒక తాడి చెట్టై పుట్టాడు. ఆ చెట్టు నీడ నాశ్రయించుకొని బ్రహ్మరాక్షసభావం పొందిన ఒక భార్యాభర్తల జంట నివసిస్తోంది.

వారి పూర్వజన్మవృత్తాంతమేమంటే, కుశీలుడనే పేరు గల బుద్ధిమంతుడైన బ్రాహ్మణుడుండేవాడు. అతడు వేదవేదాంగాలు, తత్త్వాలు బాగుగా తెలిసినవాడు. సమస్త శాస్త్రాలు అధ్యయనం చేశాడు. సదాచారం పాలించేవాడు. అట్టి విద్వాంసుడైన ఆ బ్రాహ్మణునకు లోభం చాల ఎక్కువ. అందుచేత తన భార్యను కూడ వెంట పెట్టుకొని పోయి, పట్టకూడని పరిగ్రహ దానాలన్నీ స్వీకరిస్తూ ఉండేవాడు. కాని తక్కిన బ్రాహ్మణు లెవ్వరికీ చిల్లిగవ్వ కూడ పోనిచ్చేవాడు కాడు. ఆ దంపతులు చనిపోయిన తరువాత బ్రహ్మరాక్షసులై ఆ తాడిచెట్టు నాశ్రయించారు. ఆకలి దప్పులతో చాలకాలం అలమటించి వారు దాని నీడకు చేరారు.

భార్య 'నాథా! మనకు ఈ భయంకర మయిన దుఃఖం ఎలా తీరుతుంది?' అని అడిగింది. "ఓ భామా! బ్రహ్మవిద్యోపదేశం, ఆత్మతత్త్వవిచారణ కర్మవిధి జ్ఞానం లేకుండ మనకు విముక్తి కలుగదు." అన్నాడు భర్త. అప్పుడామె '**కింతత్ బ్రహ్మ? కిమధ్యాత్మం? కింకర్మ? పురుషోత్తమ!** (అంటే ఓ పురుషోత్తమ! బ్రహ్మము అంటే ఏమి? అధ్యాత్మం అంటే ఏమిటి? కర్మ అంటే ఏమి?)' అన్నది. తన భార్య ఆమాటలు పలకడంతో అతని ఆశ్చర్యానికి మేరలేదు. ఎందుచేత నంటే విను. ఆమె అనినమాటలు భగవద్గీతలోనివి. అది అష్టమాధ్యాయంలోని ఒక శ్లోకపాదం. దైవవశముననే, అదృష్టవశముననే ఆమెనోట ఆ పాదం వచ్చింది. ఆమె తన భర్తను ప్రశ్నించిన విధానం యాదృచ్ఛికంగా భగవద్గీతలోని శ్లోకపాదం అయిందన్నమాట. ఆ మాటలు వింటూనే తాడి చెట్టు రూపంలో ఉన్న భావశర్మకు ముక్తి కలిగి వెంటనే తన పూర్వపు ఆకారాన్ని పొందాడు. అనంతరం ఆ దంపతులిద్దరు కూడ తమ పాపాల మూలం నుండి బయట పడి, జ్ఞానం పొంది, విశుద్ధ చిత్తులై ముక్తులయ్యారు. ఆకాశం నుండి ఒక దివ్యవిమానం వచ్చింది. భార్యాభర్తలిద్దరు అందులో కూర్చుని హాయిగా స్వర్గలోకానికి చేరుకున్నారు. వారి వృత్తాంతం విని స్వర్గనివాసులు కూడ ఆశ్చర్యపోయారు.

అనంతరం బుద్ధిశాలి బ్రాహ్మణుడయిన భావశర్మ ఎంతో ఆదరంతో భక్తితో ఆ శ్లోక పాదాన్ని వ్రాసుకొని దేవదేవుడైన ఆ జనార్దనుని సేవించుకొనుచు ముక్తి ప్రదాయినియైన కాశీపట్టణం చేరుకొన్నాడు. అక్కడ మహత్తరమయిన తపస్సు నాచరిస్తున్నాడు. సరిగా అదే సమయంలో క్షీరసాగరకన్య లక్ష్మీదేవి. "నాథా! మీరు హఠాత్తుగా లేచి నిలబడి నారేమి?" అని అడిగింది తన భర్తయైన జనార్దనుని.

"దేవి! కాశీపట్టణంలో భాగీరథీ తీరాన భావశర్మ అనే బుద్ధిమంతు డయిన బ్రాహ్మణుడు భక్తిరస పరిపూర్ణుడై తదేకధ్యానంతో నానుభవించి కఠోరమయిన తపస్సు చేస్తున్నాడు. అతడు తన ఇంద్రియాలను అదుపులో

ఒక శ్లోకపాదాన్ని నిరంతరం జపిస్తూనే ఉన్నాడు. అతని తపస్సు నాకు సంతృప్తిని కలిగించింది. ఆ తపస్సునకు తగిన ఫలితాన్ని అతనికి ప్రసాదించాలని చాలా సేపటి నుండి ఆలోచిస్తున్నాను. అతనికి తత్ఫలితాన్ని ప్రసాదించడానికే ఉత్కంఠతో లేచాను." అన్నాడు విష్ణుమూర్తి.

"ఓ మహాదేవ! శ్రీహరి ప్రసన్నుడై అతని తపస్సుకు తగిన ఫలితాన్ని ప్రసాదించాలని భావించాడు కదా! భావశర్మను విష్ణుమూర్తి ఎలా అనుగ్రహించారో చెప్పండి" అని కోరింది పార్వతి.

"దేవి! ద్విజశ్రేష్ఠుడయిన భావశర్మకు శ్రీమహావిష్ణువు సాక్షాత్తు మోక్షాన్నే అనుగ్రహించాడు. ఆ అనుగ్రహం వల్ల అతని పూర్వీకులు ఎవరైతే నరకంలో ఉండి యాతనల ననుభవిస్తున్నారో, వారంతా కూడ పవిత్రులై వైకుంఠం చేరుకొన్నారు. కావున పార్వతి! ఈ ఎనిమిదవ అధ్యాయ మాహాత్మ్యాన్ని సంక్షిప్తంగానే నీకు చెప్పాను. ఈ అధ్యాయాన్ని ఎల్లవేళల ధ్యానిస్తే ఎంతైన శుభం కలుగుతుంది." అని వివరించాడు పరమశివుడు.

"ఇది భగవద్గీత అష్టమాధ్యాయ మాహాత్మ్యము" – దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వివరించారు.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

## అథ అష్టమోఽధ్యాయః - అక్షరబ్రహ్మయోగః

అర్జున ఉవాచ

కిం తద్బ్రహ్మ కిమధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ ।
అధిభూతం చ కిం ప్రోక్తమధిదైవం కిముచ్యతే ॥ 1 ॥

అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మిన్ మధుసూదన ।
ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః ॥ 2 ॥

శ్రీ భగవానువాచ

అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే ।
భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః ॥ 3 ॥

అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్ ।
అధియజ్ఞోఽహ మేవాత్ర దేహే దేహభృతాం వర ॥ 4 ॥

అంతకాలే చ మామేవ స్మరన్ముక్త్వా కలేవరమ్ ।
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః ॥ 5 ॥

యం యం వాపి స్మరన్ భావం త్యజత్యంతే కలేవరమ్ ।
తం తమేవైతి కౌంతేయ సదా తద్భావభావితః ॥ 6 ॥

తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్య చ ।
మయ్యర్పితమనోబుద్ధిః మామేవైష్యస్యసంశయమ్ ॥ 7 ॥

అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా ।
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్ ॥ 8 ॥

కవిం పురాణమనుశాసితారమ్ అణోరణీయాంసమనుస్మరేద్యః ।
సర్వస్య ధాతారమచింత్యరూపమ్ ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ ॥ 9 ॥

ప్రయాణకాలే మనసాచలేన
భక్త్యా యుక్తో యోగబలేన చైవ ।
భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్
స తం పరం పురుషముపైతి దివ్యమ్ ॥ 10 ॥

యదక్షరం వేదవిదో వదంతి విశంతి యద్యతయో వీతరాగాః ।
యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి తత్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే ॥ 11 ॥

సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్య చ ।
మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణమాస్థితో యోగధారణామ్ ॥ 12 ॥

ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్‌మామనుస్మరన్ ।
యః ప్రయాతి త్యజన్‌దేహం స యాతి పరమాం గతిమ్ ॥ 13 ॥

అనన్యచేతాః సతతం యో మాం స్మరతి నిత్యశః ।
తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః ॥ 14 ॥

మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయమశాశ్వతమ్ ।
నాప్నువంతి మహాత్మానః సంసిద్ధిం పరమాం గతాః ॥ 15 ॥

ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున ।
మాముపేత్య తు కౌంతేయ పునర్జన్మ న విద్యతే ॥ 16 ॥

సహస్రయుగపర్యంతమహర్యద్బ్రహ్మణో విదుః ।
రాత్రిం యుగసహస్రాంతాం తేఽహోరాత్రవిదో జనాః ॥ 17 ॥

అవ్యక్తాద్వ్యక్తయః సర్వాః ప్రభవంత్యహరాగమే ।
రాత్ర్యాగమే ప్రలీయంతే తత్రైవావ్యక్తసంజ్ఞకే ॥ 18 ॥

భూతగ్రామః స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే ।
రాత్ర్యాగమేఽవశః పార్థ ప్రభవత్యహరాగమే ॥ 19 ॥

పరస్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తాత్ సనాతనః ।
యః స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి ॥ 20 ॥

అవ్యక్తోఽక్షర ఇత్యుక్తః తమాహుః పరమాం గతిమ్ ।
యం ప్రాప్య న నివర్తంతే తద్ధామ పరమం మమ ॥ 21 ॥

పురుషః స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా ।
యస్యాంతఃస్థాని భూతాని యేన సర్వమిదం తతమ్ ॥ 22 ॥

యత్ర కాలే త్వనావృత్తిమావృత్తిం చైవ యోగినః ।
ప్రయాతా యాంతి తం కాలం వక్ష్యామి భరతర్షభ ॥ 23 ॥

అగ్నిర్జ్యోతిరహః శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్ ।
తత్ర ప్రయాతా గచ్ఛంతి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః ॥ 24 ॥

ధూమో రాత్రిస్తథా కృష్ణః షణ్మాసా దక్షిణాయనమ్ ।
తత్ర చాంద్రమసం జ్యోతిర్యోగీ ప్రాప్య నివర్తతే ॥ 25 ॥

శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే ।
ఏకయా యాత్యనావృత్తిమన్యయావర్తతే పునః ॥ 26 ॥

నైతే సృతీ పార్థ జానన్ యోగీ ముహ్యతి కశ్చన ।
తస్మాత్ సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున ॥ 27 ॥

వేదేషు యజ్ఞేషు తపస్సు చైవ
దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్ ।
అత్యేతి తత్సర్వమిదం విదిత్వా
యోగీ పరం స్థానముపైతి చాద్యమ్ ॥ 28 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
అక్షరబ్రహ్మయోగో నామ అష్టమోఽధ్యాయః ॥౮॥

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-నవమాధ్యాయ మాహాత్మ్యము

**పార్వతీ!** నీకు సాదరముగా భగవద్గీత తొమ్మిదవ అధ్యాయం యొక్క మాహాత్మ్యాన్ని బోధిస్తాను. సావకాశంగా విను.

నర్మదానదీ తీరంలో మాహిష్మతీపురం అనే పట్టణం ఉంది. అక్కడ మాధవుడనే బ్రాహ్మణుడుండేవాడు. ఆయన వేదవేదాంగపారంగతుడు. తత్త్వజ్ఞుడు కూడ. అతిథిమర్యాదలు చక్కగా చేసే వాడు. ఆయన విద్యల ద్వారా ఎంతో సొమ్మును సంపాదించి ఒక మహత్తరమైన యాగాన్ని ప్రారంభించాడు. ఆయాగానికి బలియివ్వడానికి ఒక మేకను తెప్పించాడు. ఆ మేక శరీరాన్ని శుభ్రం చేసి పూజ చేశాడు. ఇంతలో అందరూ ఆశ్చర్యపడేలా ఆ మేక నవ్వుతూ ఉచ్చైస్వరంతో 'ఓ బ్రాహ్మణుడా! ఎన్నో యజ్ఞాలు చేసి ఏం లాభం? ఈ యజ్ఞాల ఫలితమంతా నశించేదే. ఇలాంటి యజ్ఞాలు నే నెన్నో చేశాను. అయినా నా ప్రస్తుత దశ చూడు!' అన్నది. కుతూహలం కలిగించే దాని మాటలు విని యజ్ఞమండపంలోని వారంతా ఆశ్చర్యపోయారు. చేతులు జోడించి, కళ్ళప్పగించి అలాగే చూస్తూ ఉండిపోయిన బ్రాహ్మణుడు కొంతసేపటికి తేరుకొని మేకకు శ్రద్ధతో వినయంగా నమస్కరించి, "ఓ మేక! నీవెవరు? ఏ జాతికి చెందిన దానవు? నీ స్వభావం ప్రవర్తన ఎలాంటివి? ఎందువల్ల నీకీ మేక జన్మ సంప్రాప్తించింది?" ఇదంతా వివరంగా చెప్పు" అని కోరాడు.

"బ్రహ్మజ్ఞా! నేను పూర్వజన్మలో ఎంతో పవిత్రమైన బ్రాహ్మణవంశంలో జన్మించాను. యజ్ఞాలు యాగాలు ఎన్నో చేశాను. వేదవిద్యలో ప్రావీణ్యం సంపాదించాను. ఒకరోజున నా భార్య దుర్గాదేవికి భక్తిభావంతో వినమ్రంగా నమస్కరించి, మా కుమారుని రోగం నయమవడం కోసం ఒక మేకను బలి యివ్వాలని తలంచి నావద్దకు వచ్చి మేకను తీసుకొని

దమ్మని చెప్పింది. నేనలాగే చేశాను. ఇక బలియివ్వడమే తరువాయి. ఇంతలో దాని తల్లి పరుగుపరుగున వచ్చి తన బిడ్డను చూసుకొని "ఓరీ బ్రాహ్మణాధమా! పాపాత్ముడా! నీవు నాబిడ్డను చంపజూచావు. నీకు మేక జన్మలభించుగాక!" అని శపించి వెళ్ళిపోయింది. వెంటనే నాకు మేక జన్మప్రాప్తించింది. అయినా నాకు పూర్వజన్మస్మృతి పోలేదు. అయ్యా! నీవు వినదలచుకొంటే మరొక విషయం కూడ చెబుతాను. విను. కురుక్షేత్రమనే ప్రసిద్ధ క్షేత్రం నీకు తెలియునుకదా! అది మోక్షప్రదాయిని, అక్కడ చంద్రశర్మ అనే సూర్యవంశపురాజుండేవాడు. ఒకనాడు సూర్యగ్రహణం వచ్చింది. రాజు చాల శ్రద్ధతో 'కాలపురుష' దానం చెయ్యడానికి సిద్ధమయ్యాడు. వేదవేదాంగాలలో ఉద్దండుడయిన ఒక పండితుని పిలిపించాడు. పురోహితుని తోపాటు ఆ ముగ్గురూ పవిత్రనదీ జలాల్లో స్నానం చేశారు. నూతన వస్త్రాలు ధరించారు. పవిత్ర భావంతో ప్రసన్నచిత్తుడై శరీరానికి మంచి గంధం పూసుకున్నాడు. ప్రక్కనే ఉన్న పురోహితుని చేయిపట్టుకొని రాజు అక్కడనున్న ప్రజల గుంపు వద్దకు చేరాడు. యథోచితంగా విధి పూర్వకముగా, రాజు బ్రాహ్మణునకు కాలపురుషదానం చేశాడు.

అయితే ఆ సమయంలో కాలపురుషుని హృదయం చీల్చుకొని, అందుండి పాపాత్ముడయిన 'చండాలుడు' ఆవిర్భవించాడు. మరికొంత సేపటికి 'నింద' కూడ చండాలకన్య రూపంలో కాలపురుషుని శరీరం నుండి వెలువడింది. ఇంతలోనే ఆ చండాలజంట ఎఱ్ఱని నేత్రాలతో దానం తీసుకొన్న బ్రాహ్మణుని యొక్క శరీరంలో ప్రవేశించింది. అయితే, ఆ బ్రాహ్మణుడు ఏమాత్రం చలించలేదు. అతనికి జరిగిందేమిటో కూడ తెలియదు. ఆ సమయంలో అతడు మనస్సులోనే భగవద్గీత తొమ్మిదవ అధ్యాయాన్ని [రాజవిద్యారాజగుహ్యయోగాన్ని] జపించుకొంటున్నాడు. రాజు ఈ దృశ్యాన్నంతటిని కళ్ళప్పగించి చూస్తున్నాడు. బ్రాహ్మణుని మనస్సులో గోవిందుడు శయనించి ఉన్నాడు. అలా తొమ్మిదవ అధ్యాయం చదువుతూ బ్రాహ్మణుడు తన మనస్సులో గోవింద ధ్యానం

చేస్తున్నప్పుడు ఆ గీతాక్షరాలనుండి ఆవిర్భవించిన విష్ణుదూతలవలన ఆ చండాలజంట పీడింప బడి బయటకు పారిపోయారు. బ్రాహ్మణుని బాధించాలనే ఆ జంట ప్రయత్నం విఫలమయింది. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూస్తున్న రాజు నేత్రాలు ఆనందంతో చెమ్మగిల్లాయి. వెంటనే 'ఓ బ్రాహ్మణోత్తమా! మీరు ఈ ఆపద నుండి ఎలా బయట పడగలిగారు? ఏ మంత్రాన్ని లేక ఏ దేవతను స్మరించారు? ఇదంతా తెలియజెప్పండి.' అని రాజు ప్రార్థించాడు.

అంతట బ్రాహ్మణుడు 'రాజా! చండాలరూపంలో వచ్చింది భయంకరమైన 'పాపం'. ఆ స్త్రీ సాక్షాత్తు 'నింద.' ఆ ఇద్దరిని నేను అలాగే భావిస్తున్నాను. [కొన్ని దానాలు ఇంత భయంకరమైనవి. అయితే దానం స్వీకరించే వాని మనసు భగవంతునితో నిండి ఉంటే, అతడు నిరంతరం భగవద్ధ్యాన తత్పరుడయితే ఏ విధమయిన దానఫలితమూ అతనిని ఏమీ చేయలేదని ఇలాంటి సంఘటనల వల్ల తెలుసుకోవాలి.] ఆ సమయంలో నేను భగవద్గీత తొమ్మిదవ అధ్యాయాన్ని మనసులో జపిస్తూ గోవిందుని ధ్యానిస్తున్నాను. అందుచేత దాన స్వీకార జనితమయిన ఆపద నుండి తప్పించుకొన్నాను" అని వివరించాడు. ఇది విని రాజు ఆ బ్రాహ్మణోత్తముని చేతనే నవమాధ్యాయం పారాయణ చేయించాడు. అనంతరం వారిరువురు కూడ మోక్షమార్గంలో పయనించారు.

మేక చెప్పిన ఈ కథను విని, బ్రాహ్మణుడు పశ్చాత్తాప పడి, దానిని విడిచి పెట్టాడు. తాను కూడ భగవద్గీత నవమాధ్యాయాన్ని ప్రతిరోజు శ్రద్ధాభక్తులతో పఠించి సంపూర్ణాయురారోగ్యాలతో జీవించి అనంతరం హాయిగా విష్ణుధామం చేరుకున్నాడు.

"ఇది భగవద్గీత నవమాధ్యాయ మాహాత్మ్యము" - దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వివరించారు.

★ ★ ★

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

# అథ నవమోఽధ్యాయః

## రాజవిద్యా రాజగుహ్యయోగః

### శ్రీభగవానువాచ

ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే ।
జ్ఞానం విజ్ఞానసహితం యద్ జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥ 1 ॥

రాజవిద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్ ।
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయమ్ ॥ 2 ॥

అశ్రద్దధానాః పురుషా ధర్మస్యాస్య పరంతప ।
అప్రాప్య మాం నివర్తంతే మృత్యుసంసారవర్త్మని ॥ 3 ॥

మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా ।
మత్ స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః ॥ 4 ॥

న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్ ।
భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః ॥ 5 ॥

యథాకాశస్థితో నిత్యం వాయుః సర్వత్రగో మహాన్ ।
తథా సర్వాణి భూతాని మత్స్థానీత్యుపధారయ ॥ 6 ॥

సర్వభూతాని కౌంతేయ ప్రకృతిం యాంతి మామికామ్ ।
కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్ ॥ 7 ॥

ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః ।
భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్ ॥ 8 ॥

న చ మాం తాని కర్మాణి నిబధ్నంతి ధనంజయ ।
ఉదాసీనవదాసీనమసక్తం తేషు కర్మసు ॥ 9 ॥

మయాధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్ ।
హేతునానేన కౌంతేయ జగద్విపరివర్తతే ॥ 10 ॥

అవజానంతి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్ ।
పరం భావమజానంతో మమ భూతమహేశ్వరమ్ ॥ 11 ॥

మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః ।
రాక్షసీమాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః ॥ 12 ॥

మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః ।
భజంత్యనన్యమనసో జ్ఞాత్వా భూతాదిమవ్యయమ్ ॥ 13 ॥

సతతం కీర్తయంతో మాం యతంతశ్చ దృఢవ్రతాః ।
నమస్యంతశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే ॥ 14 ॥

జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజంతో మాముపాసతే ।
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్ ॥ 15 ॥

అహం క్రతురహం యజ్ఞః స్వధాహమహమౌషధమ్ ।
మంత్రోఽహమహమేవాజ్యమహమగ్నిరహం హుతమ్ ॥ 16 ॥

పితాహమస్య జగతో మాతా ధాతా పితామహః ।
వేద్యం పవిత్రమోంకార ఋక్సామ యజురేవ చ ॥ 17 ॥

గతిర్భర్తా ప్రభుః సాక్షీ నివాసః శరణం సుహృత్ ।
ప్రభవః ప్రలయః స్థానం నిధానం బీజమవ్యయమ్ ॥ 18 ॥

తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ ।
అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున ॥ 19 ॥

త్రైవిద్యా మాం సోమపాః పూతపాపా
యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయంతే ।
తే పుణ్యమాసాద్య సురేంద్రలోకమ్
అశ్నంతి దివ్యాన్ దివి దేవభోగాన్ ॥ 20 ॥

తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి ।
ఏవం త్రయీధర్మమనుప్రపన్నా
గతాగతం కామకామా లభంతే ॥ 21 ॥

అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥ 22 ॥

యేఽప్యన్యదేవతా భక్తా యజంతే శ్రద్ధయాన్వితాః ।
తేఽపి మామేవ కౌంతేయ యజంత్యవిధిపూర్వకమ్ ॥ 23 ॥

అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ ।
న తు మామభిజానంతి తత్త్వేనాతశ్చ్యవంతి తే ॥ 24 ॥

యాంతి దేవవ్రతా దేవాన్ పితౄన్యాంతి పితృవ్రతాః ।
భూతాని యాంతి భూతేజ్యా యాంతి మద్యాజినోఽపి మామ్ ॥ 25 ॥

పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి ।
తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః ॥ 26 ॥

యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్ ।
యత్తపస్యసి కౌంతేయ తత్కురుష్వ మదర్పణమ్ ॥ 27 ॥

శుభాశుభఫలైరేవం మోక్ష్యసే కర్మబంధనైః ।
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి ॥ 28 ॥

సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః ।
యే భజంతి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్ ॥ 29 ॥

అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్ ।
సాధురేవ స మంతవ్యః సమ్యగ్వ్యవసితో హి సః ॥ 30 ॥

క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాంతిం నిగచ్ఛతి ।
కౌంతేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి ॥ 31 ॥

మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః ।
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాః తేఽపి యాంతి పరాం గతిమ్ ॥ 32 ॥

కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా ।
అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వ మామ్ ॥ 33 ॥

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామేవైష్యసి యుక్త్వైవమాత్మానం మత్పరాయణః ॥ 34 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
రాజవిద్యారాజగుహ్యయోగో నామ నవమోఽధ్యాయః ॥౯॥

* * *

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-దశమాధ్యాయ మాహాత్మ్యము

**పార్వతి!** ఇప్పుడు నీవు దశమాధ్యాయ మాహాత్మ్యాన్ని విను. అది స్వర్గమనే కోటలో చేరటానికి చక్కని సోపానం. మంచి ప్రభావం కలది.

కాశీపట్టణంలో ధీరబుద్ధి అనే ప్రఖ్యాతి చెందిన బ్రాహ్మణుడుండేవాడు. నందివలెనే అతడు కూడా నాకు పరమభక్తుడు. అతడు పవిత్రమయిన పద్ధతిలో ధనార్జన చేసే వాడు. శాంతచిత్తుడు. హింసాకార్యాలకు దూరంగా ఉండేవాడు. జితేంద్రియుడైనందువల్ల అతడెప్పుడూ నివృత్తి మార్గంలోనే ఉండేవాడు. చతుర్వేదాలు చదువుకొన్నవాడు. శాస్త్రాలన్నీ అతనికి తెలుసు. అతని మనస్సు ఎప్పుడూ నా మీదనే లగ్నమై ఉండేది. అతడు తన మనసును అంతరాత్మకు అనుసంధించి ఎల్లప్పుడు ఆత్మసాక్షాత్కారం చేసుకొనేవాడు. అందుచేత అతడెప్పు డెక్కడికి వెళ్ళుచున్నా, నేనతని కూడ ఉండి ప్రేమతో అతనికి చేయూత నిచ్చి నడిచేవాణ్ణి.

నా పారిషదుడు భృంగిరిటి చూచి ఒకసారి "భగవాన్! ఇట్టి అదృష్టం ఎవరికయిన పట్టిందా? ఈ మహాత్ముడెవరు? ఎటువంటి తపస్సు, హోమాలు, జపాలు చేశాడు? తామే ఆయనను స్వయంగా సహాయంగా ఉండి నడిపిస్తున్నారే!" అని ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.

భృంగిరిటి అడిగిన ప్రశ్నకు ఇలా సమాధానం చెప్ప నారంభించాను–

ఒకనాటి మాట. కైలాస పర్వతానికి ప్రక్కనే ఉన్న పున్నాగవనంలో పల చంద్రుని యొక్క చల్లని కిరణాలు పరచుకొనియున్న నేలమీద కట్టబడిన వేదికమీద నేను కూర్చుని ఉన్నాను. నేను కూర్చున్న తరువాత ఒక్కక్షణానికే ఎందుకో అకస్మాత్తుగా కటిక చీకటి వ్యాపించింది. అచటి చెట్లు గాలికి ఊగిపోయాయి.కొమ్మ లెన్నో విరిగి పడిపోయాయి.

కంటి చెదిరేటట్లుగా పర్వతం యొక్క రాయి కూడ కదలాడ సాగింది. దిక్కులు అక్కడొక భయంకరమైన శబ్దం వెలువడింది. పర్వత గుహాలు కూడ ప్రతిధ్వనించసాగాయి. ఇంతలో ఆకాశం నుండి ఒక్క పెద్ద పక్షి వచ్చి వ్రాలింది. భయంకరమయిన నలుపు. కాటుక వంటి నలుపు. రెక్కలు తెగిన నల్లని పర్వతంలా ఉందది. కాళ్ళతో మాత్రమే నేలమీద నడుచుకొంటూ నా చరణ కమలాల దగ్గర అప్పుడే వికసించిన ఒక కమలాన్ని ఉంచి స్పష్టమయిన మాటలతో ఇలా అన్నది.

"దేవా! నీకు జయము. చిదానందమయ సుధాసాగరులై మీరు జగత్తును పాలిస్తున్నారు. మీ పాలన సద్భావనాయుక్తము. దానిలో మీకు ఆసక్తి యేమీ ఉండదు. మీ వైభవం అంతులేనిది. మీకు నమస్కారములు. అద్వైత భావనతో పరిపూర్ణమయిన బుద్ధికల వారు త్రివిధ దోషాలను, తాపాలను పరిహరిస్తారు. జితేంద్రియులైన భక్తులకు మీరు అధీనులైయుంటారు. ధ్యానంలో మీ విశ్వరూపం నిత్యముక్తులు, నిరాకారులు, నిరామయులు, అవధిలేనివారు. అహంకార శూన్యులు, ఆవరణరహితులు, మరియు నిర్గుణులు కూడ. మీ చరణ కమలాలు దీనార్తులకు రక్షణ కలిగిస్తాయి. మీ ఫాలాగ్ని రూపమయిన మహో గ్రవిషజ్వాలలతో మీరు కాము దేవుని దహించి వేశారు. మీకు జయము. మీరు ప్రత్యక్షాది ప్రమాణాలకు సాధ్యులు కాకపోయినా ప్రామాణ్య స్వరూపులు. మీకు నా నమస్కారములు. చైతన్యరూపులు, త్రిభువన ధారులు అయిన మీకు ప్రణామాలర్పించుకొంటున్నాను. యోగీశ్వరుల శిరస్సులు తాకే మీ పాదపద్మాలకు నా వందనాలు. మీ పాదాలు అపారమయిన భవసాగరం నుండి తరింప చేసే అద్భుతశక్తి కలవి సహస్రవదనుడయిన నాగరాజు కూడ మీ గుణగణాలను సంపూర్ణముగా వర్ణింప లేడు. అలాంటప్పుడు అల్పబుద్ధినైన నాబోటి పక్షిసంగతి వేరే చెప్పాలా?"

పక్షిచేసిన స్తోత్రం విని "ఓ పక్షిరాజా! నీ వెవరవు? ఎక్కడ నుండి వచ్చావు? నీ ఆకారం చూస్తే హంసలా ఉంది. రంగు చూస్తే అందుకు

విరుద్ధంగా కాకిలా ఉంది. ఏ ప్రయోజనాన్ని ఆశించి నీ వద్దకు వచ్చావో చెప్పు" అన్నాను.

అంతట పక్షి "పరమేశ్వరా! నేను బ్రహ్మదేవుని హంసను అయితే నా శరీరానికి నలుపురంగు వచ్చిన సంగతి చెబుతాను విను. ప్రభూ! తాము సర్వజ్ఞులు. తమ వద్ద దాచే దేముంది? అయినా, మీరు ఆజ్ఞాపించారు కాబట్టి చెబుతున్నాను."

సౌరాష్ట్ర దేశంలో మనోహరమయిన ఒక సరోవరమున్నది. అందులో చక్కని కమలాలు వెల్లివిరుస్తూ ఉంటాయి. అక్కడ బాలచంద్రుని ఖండములవంటి తెల్లని తామర తూడులను భక్షిస్తూ ఉంటాను. ఒకనాడు తీవ్రమయిన గ్రీష్మతాపంలో ఆకాశంలో ఎగురుతున్నాను. అకస్మాత్తుగా భూమిమీద పడిపోయాను. తెలివి వచ్చిన తరువాత నేను భూమి మీద పడిపోవడానికి కారణం ఎంత ఆలోచించినా తెలియలేదు. అయ్యో! నాకేమైంది? నేనీరోజున ఇలా పడిపోయానేమి? కర్పూరం వలె స్వచ్ఛమయిన నా తెల్లని శరీరం ఇలా నల్లబడిపోయినదేమి? అని ఆశ్చర్యపోయాను. ఇప్పటికీ నాకు ఆశ్చర్యంగా ఉన్నది. ఏమిటంటే ఆ చెరువులోని కమలాల నుండి 'హంసా! లే. నీవు పడిపోవడానికి, నీ రంగు మారడానికి కారణం చెబుతాను' అన్న మాటలు వినిపించాయి. ఎలాగో లేచి చెరువు మధ్య కమలం వద్దకు వెళ్ళాను. అక్కడ అయిదు కమలములు కలిసిన సుందరమయిన స్త్రీరూపం కనిపించింది. ఆమెకు నమస్కరించి, ప్రదక్షిణం చేసి, యావత్ వృత్తాంతము తెలియజేయవలసినదిగా కోరాను.

"ఓ కలహంసమా! నీవు ఆకాశమార్గంలో నన్ను దాటుకొని వెళ్ళిపోయావు. ఆ పాప పరిణామమే నిన్ను భూమిమీద పడవేసింది. అందుకే నీ శరీరం రంగు మారిపోవడం కూడ. అయితే, నీవు పడిపోయిన తరువాత నాకే జాలి కలిగింది. నేనిప్పుడు మధ్యమ కమలం ద్వారా మాట్లాడుతున్నాను. ఆ సమయంలో నా ముఖం నుండి వెలువడిన సుగంధాన్ని పీల్చి అరవైవేల తుమ్మెదలు స్వర్గాన్ని

చేసుకున్నాయి. పక్షిరాజా! నా కెలాంటి ప్రభావం ఎలా వచ్చిందో చెబుతాను విను –

ఈ జన్మకు మూడు జన్మల వెనుక నేను భూలోకంలో ఒక బ్రాహ్మణ కన్యగా పుట్టాను. అప్పుడు నా పేరు సరోజవదన. నాకు వివాహమైనది. గురుజనుల సేవ చేసుకొంటూ పాతివ్రత్యమే పరమావధిగా కాలం గడుపుతున్నాను. ఒకనాడు నేను ఒకమైనా పక్షికి పాఠం నేర్పుతున్నాను. అందుచేత పతిసేవకు కించిత్తు ఆలస్యం జరిగింది. ఇంతలోనే నా భర్తకోపించి, 'ఓసీ! పాపిష్టిదానా! నీకు పతిసేవకంటె అదే ముఖ్యమా? అయితే నీవూ మైనా పక్షివై జన్మించు' అని శపించాడు. తదనుగుణంగా నేను చనిపోయిన పిమ్మట మైనా పక్షిగా పుట్టినా, పాతివ్రత్య మహిమవల్ల నాకు మునుల ఇంట ఆశ్రయం లభించింది. ఒక మునికన్య నన్ను పెంచేది. నేనున్న ఇంటి యజమాని ప్రతిరోజు ఉదయమే లేచి భగవద్గీతలో విభూతియోగమునా ప్రసిద్ధి చెందిన పదవ అధ్యాయాన్ని భక్తి శ్రద్ధలతో పఠించేవాడు. పాపాలను నశింప జేసే శక్తికల ఆ అధ్యాయాన్ని నేను రోజూ వినేదాన్ని. పక్షిరాజా! నా ఆయుర్దాయం తీరి, నేను శరీరాన్ని విడిచి, ఆ పుణ్యం వల్లనే స్వర్గలోకంలో ఒక అప్సరసగా జన్మించాను. ఆ జన్మలో నాపేరు పద్మావతి. లక్ష్మీదేవికి నేను ప్రియ సఖిని. ఒకరోజున దివ్య విమానంపై ఆకాశంలో విహరిస్తున్నాను. అందమైన పద్మాలతో నిండిన మనోహరమయిన ఈ సరస్సుపై నా దృష్టిపడింది. వెంటనే దిగాను. జలక్రీడలారంభించాను. ఇంతలో దుర్వాసమహర్షి వచ్చి పడ్డాడు. వస్త్రవిహీననైన నన్ను చూచాడు. నాకు భయం వేసి, ఒక కమలిని రూపం ధరించాను. నా రెండు కాళ్ళూ రెండుకమలాలు, రెండు చేతులూ రెండు కమలాలు, ముఖంతో సహా తక్కిన శరీరమంతా ఒక కమలం, ఈ విధంగా 'పంచకమలిని'గా మారాను. అయినా దుర్వాసునికోపం చల్లారలేదు. ఆయన మండి పడిపోతూ "పాపాత్మురాలా! నీవు వంద సంవత్సరాల వరకు ఇలాగే

పడి ఉండు" అని శపించి క్షణంలో అంతర్ధానమయ్యాడు. నేను కమలిని నైనా భగవద్గీత పదవ అధ్యాయం యొక్క మాహాత్మ్యం వలన నా వాక్కునకు హాని ఏర్పడలేదు. అట్టి పంచకమలిని నైన నన్ను దాటిపోవడమే నీవు చేసిన అపరాధం. అందువల్ల నీకీ అవస్థ వచ్చింది. "పక్షిరాజా! నీవు నా యెదుట ఉండడం చాల ఆనందంగా ఉంది. ఈనాటితో దుర్వాసుని శాపావధి అంటే నూరు సంవత్సరాలకాలం గడచిపోయింది. నేను పఠించే ఆ ఉత్తమ అధ్యాయాన్ని నీవుకూడ విను. విన్నంత మాత్రననే నీపాపం నశిస్తుంది. నీకు కూడ విముక్తి లభిస్తుంది అని చెప్పి ఆ అధ్యాయాన్ని శ్రావ్యంగా చదివింది. ఆమెకు ముక్తి లభించింది. ఆమె నాకిచ్చిన కమలమే నీ పాదాల ముందుంచాను."

అని చెప్పి పక్షి ప్రాణం వదిలింది. ఇక్కడ ఒక అద్భుతం జరిగింది. ఆ పక్షి దశమాధ్యాయ ప్రభావం వల్ల ఉత్తమ బ్రాహ్మణవంశంలో జన్మించింది. అతడే మన యెదుట నున్న ధీరబుద్ధి. భృంగిరిటీ! జన్మతః అభ్యాసం చేయడం వల్ల, శైశవావస్థ నుండి, వీనికి గీత దశమాధ్యాయం కంఠస్థమయింది. దీని అర్థ చింతన వలన ఇతడు సర్వభూతాంతరస్థితు డయిన శ్రీ మహావిష్ణువును ఎల్లప్పుడూ దర్శించుకొనుచు ఉంటాడు. ఈతని స్నేహపూర్వకమయిన దృష్టి ఏ జీవిపై ప్రసరిస్తుందో, ఆ జీవి త్రాగుబోతయినా, బ్రహ్మహత్యాపాతకుడయినా కూడ ముక్తిని పొందగలడు. పూర్వజన్మలో కూడ ఈ అధ్యాయాన్ని అభ్యాసం చేయడం వలన వీనికి దుర్లభమయిన తత్త్వజ్ఞానం కూడ లభించింది. ఆ విధంగా ఈ బ్రాహ్మణుడు జీవన్ముక్తిని కూడ పొందాడు. అందుచేత ఇతడు పయనిస్తున్న దారిలో ఇతని కూడ నేను సహాయంగా వెళుతూ ఉంటాను. భృంగిరిటీ! తెలుసుకొన్నావు కదా ఈ పదియవ అధ్యాయ మహిమ" అన్నాడు శివుడు.

పార్వతీ! ఈ విధంగా భృంగిరిటికి చెప్పిన సమస్తపాపనాశకమయిన భగవద్గీత పదవ అధ్యాయమాహాత్మ్యాన్ని నీవు కూడ విన్నావు కదా! స్త్రీలుకాని, పురుషులు కాని ఎవరైనాసరే, ఈపదవ అధ్యాయాన్ని

వింటేచాలు, అన్ని ఆశ్రమాలను నియమబద్ధంగా పాటించిన ఫలితం అవశ్యం చేకూరుతుంది."

అని పరమ శివుడు చెప్పాడు.

"ఇది భగవద్గీత దశమాధ్యాయ మాహాత్మ్యము" – దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వినిపించిరి.

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

## అథ దశమోఽధ్యాయః - విభూతియోగః

శ్రీభగవానువాచ

భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచః ।
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా ॥ 1 ॥

న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః ।
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః ॥ 2 ॥

యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్ ।
అసమ్మూఢః స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే ॥ 3 ॥

బుద్ధిర్జ్ఞానమసమ్మోహః క్షమా సత్యం దమః శమః ।
సుఖం దుఃఖం భవోఽభావో భయం చాభయమేవ చ ॥ 4 ॥

అహింసా సమతా తుష్టిః తపో దానం యశోఽయశః ।
భవంతి భావా భూతానాం మత్త ఏవ పృథగ్విధాః ॥ 5 ॥

మహర్షయః సప్త పూర్వే చత్వారో మనవస్తథా ।
మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః ॥ 6 ॥

ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః ।
సోఽవికంపేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః ॥ 7 ॥

అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే ।
ఇతి మత్వా భజంతే మాం బుధా భావసమన్వితాః ॥ 8 ॥

మచ్చిత్తా మద్గతప్రాణా బోధయంతః పరస్పరమ్ ।
కథయంతశ్చ మాం నిత్యం తుష్యంతి చ రమంతి చ ॥ 9 ॥

తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్ ।
దదామి బుద్ధియోగం తం యేన మాముపయాంతి తే ॥ 10 ॥

తేషామేవానుకంపార్థమహమజ్ఞానజం తమః ।
నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా ॥ 11 ॥

అర్జున ఉవాచ

పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్ ।
పురుషం శాశ్వతం దివ్యమాదిదేవమజం విభుమ్ ॥ 12 ॥

ఆహుస్త్వామ్ ఋషయః సర్వే దేవర్షిర్నారదస్తథా ।
అసితో దేవలో వ్యాసః స్వయం చైవ బ్రవీషి మే ॥ 13 ॥

సర్వమేతదృతం మన్యే యన్మాం వదసి కేశవ ।
న హి తే భగవన్ వ్యక్తిం విదుర్దేవా న దానవాః ॥ 14 ॥

స్వయమేవాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ ।
భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే ॥ 15 ॥

వక్తుమర్హస్యశేషేణ దివ్యా హ్యాత్మవిభూతయః ।
యాభిర్విభూతిభిర్లోకానిమాంస్త్వం వ్యాప్య తిష్ఠసి ॥ 16 ॥

కథం విద్యామహం యోగిన్, త్వాం సదా పరిచింతయన్ ।
కేషు కేషు చ భావేషు చింత్యోఽసి భగవన్ మయా ॥ 17 ॥

విస్తరేణాత్మనో యోగం విభూతిం చ జనార్దన ।
భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్. ॥ 18 ॥

శ్రీభగవానువాచ

హన్త తే కథయిష్యామి దివ్యా హ్యాత్మవిభూతయః ।
ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నాస్త్యంతో విస్తరస్య మే ॥ 19 ॥

అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః ।
అహమాదిశ్చ మధ్యం చ భూతానామంత ఏవ చ ॥ 20 ॥

ఆదిత్యానామహం విష్ణుః జ్యోతిషాం రవిరంశుమాన్ ।
మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ ॥ 21 ॥

వేదానాం సామవేదోఽస్మి దేవానామస్మి వాసవః ।
ఇంద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా ॥ 22 ॥

రుద్రాణాం శంకరశ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్ ।
వసూనాం పావకశ్చాస్మి మేరుః శిఖరిణామహమ్ ॥ 23 ॥

పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్ ।
సేనానీనామహం స్కందః సరసామస్మి సాగరః ॥ 24 ॥

మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేకమక్షరమ్ ।
యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః ॥ 25 ॥

అశ్వత్థః సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః ।
గంధర్వాణాం చిత్రరథః సిద్ధానాం కపిలో మునిః ॥ 26 ॥

ఉచ్చైఃశ్రవసమశ్వానాం విద్ధి మామమృతోద్భవమ్ ।
ఐరావతం గజేంద్రాణాం నరాణాం చ నరాధిపమ్ ॥ 27 ॥

ఆయుధానామహం వజ్రం ధేనూనామస్మి కామధుక్ ।
ప్రజనశ్చాస్మి కందర్పః సర్పాణామస్మి వాసుకిః ॥ 28 ॥

అనంతశ్చాస్మి నాగానాం వరుణో యాదసామహమ్ ।
పితౄణామర్యమా చాస్మి యమః సంయమతామహమ్ ॥ 29 ॥

ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః కలయతామహమ్ ।
మృగాణాం చ మృగేంద్రోఽహం వైనతేయశ్చ పక్షిణామ్ ॥ 30 ॥

పవనః పవతామస్మి రామః శస్త్రభృతామహమ్ ।
ఝషాణాం మకరశ్చాస్మి స్రోతసామస్మి జాహ్నవీ ॥ 31 ॥

సర్గాణామాదిరంతశ్చ మధ్యం చైవాహమర్జున ।
అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్ ॥ 32 ॥

అక్షరాణామకారోఽస్మి ద్వంద్వః సామాసికస్య చ ।
అహమేవాక్షయః కాలో ధాతాహం విశ్వతోముఖః ॥ 33 ॥

మృత్యుః సర్వహరశ్చాహముద్భవశ్చ భవిష్యతామ్ ।
కీర్తిః శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిః క్షమా ॥ 34 ॥

బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్ ।
మాసానాం మార్గశీర్షోఽహమృతూనాం కుసుమాకరః ॥ 35 ॥

ద్యూతం ఛలయతామస్మి తేజస్తేజస్వినామహమ్ ।
జయోఽస్మి వ్యవసాయోఽస్మి సత్త్వం సత్త్వవతామహమ్ ॥ 36 ॥

వృష్ణీనాం వాసుదేవోఽస్మి పాండవానాం ధనంజయః ।
మునీనామప్యహం వ్యాసః కవీనాముశనా కవిః ॥ 37 ॥

దండో దమయతామస్మి నీతిరస్మి జిగీషతామ్ ।
మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతామహమ్ ॥ 38 ॥

యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున ।
న తదస్తి వినా యత్స్యాత్, మయా భూతం చరాచరమ్ ॥ 39 ॥

నాంతోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరంతప ।
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా ॥ 40 ॥

యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా ।
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోఽంశసంభవమ్ ॥ 41 ॥

అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవార్జున ।
విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్ ॥ 42 ॥

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు
బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే
విభూతియోగో నామ దశమోఽధ్యాయః ॥౧౦॥

* * *

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

# శ్రీమద్భగవద్గీత-ఏకాదశాధ్యాయ మాహాత్మ్యము

"పార్వతీ! గీతావర్ణనతో సంబంధం కల్గిన కథ, విశ్వరూప సందర్శనం అనే పదకొండవ అధ్యాయం యొక్క పావన మాహాత్మ్యాన్ని ఆలకించు. ఓ విశాలాక్షీ! ఈ అధ్యాయం యొక్క మాహాత్మ్యాన్ని పూర్తిగా వివరించాలంటే నాతరం కూడ కాదు. ఎందుచేత నంటే దీనికి సంబంధించిన వేలాది కథలు ప్రసిద్ధిలో ఉన్నాయి. వానిలో ఒకటి మాత్రం నీకు వివరిస్తున్నాను." అని మహాదేవుడు ప్రారంభించాడు.

ప్రణీతా నదీతీరంలో మేఘంకరమనే ఒక గొప్ప నగరం ఉన్నది. దాని ప్రాకారాలు గోపురద్వారాలు ఎంతో ఉన్నత మయినవి. అక్కడ పెద్ద విశాలమయిన ఆరామాలున్నాయి. బంగారపు స్తంభాలతో నిర్మిం పబడినాయవి. ఆ నగరంలో శ్రీమంతులు, సుఖ సంపన్నులు, శాంత చిత్తులు, సదాచారులయిన జితేంద్రియులు చాలమంది నివసిస్తున్నారు. చేతిలో శారఙ్గం (ధనువు) ధరించి జగదీశ్వరుడయిన శ్రీమహావిష్ణువు విరాజమానుడై ఉన్నాడా నగరంలో. ఆయన పరబ్రహ్మ యొక్క సాకార రూపం. తన నయనారవిందాలతో జగత్తుకు జీవన సౌఖ్యాన్ని ప్రసాదిస్తున్నాడాయన. అటువంటి భగవంతుని ఆకారం వామనమూర్తి అవతారం. అది మేఘ సమానమయిన శ్యామాకృతితో నున్న విగ్రహం. వక్షస్థలంపై శ్రీవత్సం (కౌస్తుభమణి) యొక్క చిహ్నం స్పష్టంగా గోచరిస్తూ ఉంటుంది. కమలం వనమాల ఇంకా అనేక ఆభరణాలతో విభూషితుడయిన వామనమూర్తి రత్నగర్భ అయిన సముద్రంలా ఉన్నాడు. మెరుపు నుండి రాలిపడిన మేఘశకలమా అని అనిపించే విధంగా శోభిల్లుతూ, పీతాంబర ధారియై కాంతిమంతంగా విరాజిల్లుతున్న మూర్తి అది. ఆ వామనమూర్తిని దర్శించుకొంటేనే చాలు జీవుని యొక్క జన్మ బంధాలన్నీ విముక్తమౌతాయి. ఆ నగరంలో ప్రసిద్ధి

చెందినది మేఖలా తీర్థం. ఆ తీర్థంలో స్నానమాడిన మానవులు శాశ్వతంగా వైకుంఠ ధామాన్ని చేరుకొంటారు. అక్కడే జగత్కారణా కలాకృతి మూర్తి అయిన శ్రీనరసింహస్వామి యొక్క దర్శనం కూడ చేసికొని మానవులు సప్తజన్మల పాపాల నుండి విముక్తి పొందుతారు. ఆ మేఖలా తీర్థంలో గణేశదర్శనం చేసికొన్న భక్తుడు దుస్తరమయిన విఘ్నాలను కూడ దాటగలడు.

అట్టి మేఘంకర నగరంలో సునందుడనే బ్రాహ్మణోత్తముడుండేవాడు. ఆయన బ్రహ్మచర్య పరాయణుడు. మమతాహంకార రహితుడు. వేదశాస్త్ర ప్రవీణుడు. జితేంద్రియుడు. వాసుదేవ శరణాగతుడు. ఆయన శార్ఙ్గ ధనుర్ధారియైన శ్రీమహావిష్ణువు సమక్షంలో ప్రతిరోజు భగవద్గీత పదకొండవ అధ్యాయం విశ్వరూప దర్శన యోగాన్ని భక్తి శ్రద్ధలతో నిష్ఠగా పఠించేవాడు. అందువల్ల ఆయన బ్రహ్మజ్ఞాని కాగలిగినాడు. పరమానంద సందోహపరిపూర్ణమయిన ఉత్తమ జ్ఞానమయ సమాధి ద్వారా ఆయన తన ఇంద్రియాలను అంతర్ముఖం చేసుకొనడం (వశపరచుకొనుట) చేత నిశ్చలస్థితిని పొంద గలిగాడు. ఆయన ఎల్లప్పుడు జీవన్ముక్తుడయిన యోగివలె ఉండేవాడు. ఒకసారి బృహస్పతి సింహరాశిలో ప్రవేశించిన సమయంలో మహాయోగి యైన సునందుడు గోదావరీ తీరానికి యాత్రలకు బయలుదేరాడు. ఆయన విరజ, తారా, కపిల, అష్ట, కపిల ద్వార, నృసింహవన, అంబికాపురి, కరస్థాన పురాది తీర్థాల్లో స్నానాలు చేస్తూ, దైవదర్శనం చేసుకొంటూ, 'వివాహ మండపం' అనే నగరానికి చేరుకొన్నాడు. అక్కడాయన ప్రతి ఇంటికి వెళ్ళి తాను ఉండడానికి చోటు అడిగాడు. వీలుకాదన్నారు. అలా గ్రామంలోని మొత్తమందరి గృహాలకు వెళ్ళి అడిగినా ఎవ్వరూ చోటివ్వలేదు. చివరకు ఆ గ్రామాధికారి ఆయనకు ఒక ధర్మసత్రం చూపించాడు. అతడు అక్కడున్న బాటసారులందరితో పాటుగా ఆ రాత్రి సత్రములోపలనే నిద్రపోయాడు. కాని తెల్లవారి చూస్తే ఆయన ఒక్కడు సత్రము బయట పండుకొని ఉన్నాడు. ఆయనకే అర్థం కాలేదు. లోపలికి వెళ్ళి చూచాడు. అక్కడ ఒక్కరూ లేరు. ఆయన వారిని వెదకుతూ నగరంలో

తిరుగుతూ ఉండగా గ్రామాధికారి కనిపించాడు. చూసిన తోడనే ఆ గ్రామాధికారి 'అయ్యా! మీరు దీర్ఘాయుష్మంతులు. మీలో ఏదో లోకోత్తరమయిన దివ్యశక్తి ఉన్నది. మీతోటి వారంతా ఏమయ్యారు? మీరు ముందుగా సత్రములోపలనే పడుకున్నారు కదా! మరి తెల్లవారే సరికి బయటకు ఎలా వచ్చారు? మహాత్మా! మీలో ఏ మంత్రశక్తి ఉన్నది? ఏ విద్యనాశ్రయించి, మీరు దేవతల అనుగ్రహాన్ని పొందగలిగారు? ఈ అలౌకిక శక్తిని ఎలా సంపాదించారు? పుణ్యాత్మా! దయచేసి మీరు గ్రామం విడిచి వెళ్ళకండి. నేను సర్వదా మీ శుశ్రూష చేసుకొంటాను.' అన్నాడు.

సునందుడేమీ మాట్లాడలేదు. గ్రామాధికారి మొత్తం మీద సునందుని కొన్నాళ్ళపాటు ఆ గ్రామంలో ఉండేలా ఒప్పించాడు. రాత్రింబవళ్ళు ఆయనకు భక్తితో పరిచర్యలు చేస్తున్నాడు. ఏడెనిమిది రోజులు గడిచాక గ్రామాధికారి సునందుని వద్దకు భోరుభోరున ఏడుస్తూ వచ్చాడు. "మహాత్మా! ఈ రాత్రి రాక్షసుడు నా కుమారుని చంపి భక్షించాడు. నా కుమారుడెంతో గుణవంతుడు. భక్తి పరుడు కూడా. నేనే భాగ్య హీనుడను" అన్నాడు. గ్రామపాలకుని మాటలు విని "అయ్యా! ఎక్కడున్నాడా రాక్షసుడు? అతడు నీ కుమారుని భక్షించడమేమిటి? సంగతి మరికొంత వివరంగా చెప్పండి." అన్నాడు సునందుడు. "ఓ బ్రహ్మజ్ఞాని! ఈ గ్రామంలో మహాభయంకరుడు, నరమాంస భక్షకుడు అయిన రాక్షసుడున్నాడు. అతడు ప్రతిరోజు గ్రామం మీద పడి, ఇష్టం వచ్చినట్లు ప్రజలను చంపి తింటూ ఉండేవాడు. ఒకనాడు గ్రామప్రజలంతా ధైర్యం చేసి వాని వద్దకు వెళ్ళి, "ఓ రాక్షసా! నీవు మమ్మందరిని రక్షించాలి. మేము నీకోసం భుక్తి ఏర్పాటు చేస్తాము. నగరానికి దూరంగా ఒక సత్రం ఉన్నది కదా! దానిలో రాత్రిపూట బాటసారులు నిద్రిస్తూ ఉంటారు. వాళ్ళను భక్షిస్తూ ఉండు." అని పరిపరి విధాల ప్రార్థించారు. సత్రంలోనికి బాటసారులను పంపే బాధ్యత కూడ గ్రామాధికారినైన నా మీదనే పెట్టారు. ఏమి చెయ్యాలి

మరి! అందరి ప్రాణాలు రక్షించుకొనుటకు ఇదొక్కటే మార్గమని, పాపమయినా తప్పదని అనుకొన్నాము. మీరుకూడ ఆ రాత్రి ఇతర బాటసారులతోపాటుగా లోపలే నిద్రించారు. రాక్షసుడు మిమ్ము ఒక్కరిని విడిచిపెట్టి వారందరిని భక్షించాడనేది నిజం. బ్రాహ్మణోత్తమా! మీలో ఏదో దివ్యశక్తి ఉన్నది. అది మీకే తెలుసు. ఇక నిన్న నాకుమారుని కోసం వాని మిత్రుడొకడు దూరదేశం నుండి వచ్చాడు. అతడు నా కుమారునకు అత్యంత ప్రియమిత్రుడని నాకు తెలియదు. నేను వానిని మామూలు బాటసారిగా తలంచి రాత్రిపూట సత్రములో నిద్రించమని చెప్పాను. కాని ఈ విషయం తెలిసి, తన మిత్రుని ఇంటికి తీసుకొని రావాలని నాకుమారుడు నాకు చెప్పకుండ రాత్రివేళ సత్రంలో ప్రవేశించాడు. అంతే, ఇక తిరిగిరాలేదు. నా కుమారుని కూడ వాడు చంపి తినివేశాడు. నేను ఉదయమే రాక్షసుని దగ్గరకు వెళ్ళి "ఓరీ దుర్మార్గ! నా పుత్రుని కూడ నీవు చంపితిన్నావు కదరా! నీ కడుపున చనిపోయి ఉన్న నా కొడుకు బ్రతికే మార్గం ఏదయిన ఉంటే చెప్పరా తండ్రీ!" అని ప్రార్థించాను. వాడొక చిరునవ్వు విసిరి "గ్రామ పాలక! ధర్మశాలలో ప్రవేశించిన వానిని చంపితినడమే నాపని. వాడెవడయినా నా కొకటే. అయినావాడునీ కొడుకన్న సంగతి కూడ నాకు తెలియదు. వాడు తిరిగి జీవించే విధానం బ్రహ్మగారే స్వయంగా వాని నుదుట వ్రాసి ఉన్నారు. ఏ బ్రాహ్మణుడు సర్వదా నియమనిష్ఠలతో భగవద్గీత పదకొండవ అధ్యాయం పఠిస్తూ ఉంటాడో, వానికి నావల్ల ముక్తి లభిస్తుంది. అట్టివాడు నావల్ల చనిపోయినా పునరుజ్జీవితుడౌతాడు. ఇక్కడ ఎవరో బ్రాహ్మణుడు ఒకనాటి రాత్రి నిద్రపోయాడు. ఆయన గీత పదకొండవ అధ్యాయాన్ని నిరంతరం చదివే మహానుభావుడు. అందుకే నేనారోజు ఆయనను వేరు చేసి తక్కిన వారిని తిన్నాను. ఆయన ఈ అధ్యాయాన్ని మరల ఏడు సార్లు చదివి జలాన్ని అభిమంత్రించి, నా మీద చల్లినట్లైతే నిస్సందేహంగా నాకు శాపవిముక్తి లభిస్తుంది. నీ కుమారుడు కూడ బ్రతికి బయట

పడతాడు." అని తన వృత్తాంతాన్ని చెప్పాడు. అయ్యా! అందుకే నేను మీ వద్దకు వచ్చాను. దయచేసి నాకు పుత్రభిక్షను ప్రసాదించండి." అని సునందుని ప్రార్థించాడు. అంతట సునందుడు "రాత్రివేళ సత్రంలో నిద్రించే వారిని చంపితినే ఆ రాక్షసుడు ఏం పాపం చేశాడు? ఏ శాపం పొందాడు? ఈ విషయం చెప్పగలవా?" అని అడిగాడు గ్రామాధికారిని.

"విప్రోత్తమా! ఒకప్పుడీ గ్రామంలో వ్యవసాయం చేసుకొనే బ్రాహ్మణుడొకాయన ఉండేవాడు. ఒకనాడాయన కోతకు వచ్చిన పంటను రక్షించుకొనే ప్రయత్నంలో ఉన్నాడు. ఇంతలో ఎక్కడి నుంచో ఒక పెద్ద భయంకరమయిన రాబందు వచ్చి అమాంతంగా ఒక బాటసారిని చంపి పొడిచి తినేస్తోంది. ఆ రైతు చూస్తూ నిలబడ్డాడు తప్ప, దానిని అదిలించి వానిని రక్షించ లేదు. ఆ సమయానికే ఒక మహా తపస్వి అక్కడకు వచ్చాడు. ఆయనను చూస్తే ఆ బాటసారిని రక్షించ గలవానివలె, తిరిగి బ్రతికించ గలవాని వలె ఉన్నా, రాబందు అప్పటికే ఆ బాటసారిని తినేసి ఆకాశానికి ఎగిరి పోయింది. ఆ తపస్వికి రైతును చూచి చాల కోపం వచ్చింది. 'ఓరి మూర్ఖుడా! నిన్ను చూడాలంటేకూడ అసహ్యం కలుగుతోంది. నీవంటి కఠినాత్ముడు నిర్దయుడు ఎక్కడా ఉండడు. ఎదుటివానికి ఆపద వచ్చినప్పుడు ముఖం చాటేసుకొని, కేవలం తనస్వార్థమే చూచుకొనే నీలాంటి వాడు బ్రతికి ఉండడం వృథా. దొంగలు, కోరలు గల జంతువులు, సర్పాలు, శత్రువులు, అగ్ని, విషం, జలం, రాబందులు, భూతవేతాళులు – ఇలాంటివాని వల్ల ఆపదలలో చిక్కుకొన్న వారిని, ప్రాణరక్షణ కోసం అలమటిస్తున్న వారిని శక్తి ఉండి కూడ చూస్తూ రక్షించలేని దౌర్భాగ్యునకు ఆ ప్రాణిని చంపిన పాపమే లభిస్తుంది. శక్తిశాలి అయినప్పటికి – దొంగల చేతికి చిక్కిన బ్రాహ్మణుని రక్షించలేని వ్యక్తి ఘోరనరకాల ననుభవించి, తోడేలై జన్మిస్తాడు. అడవిలో కాని మరెక్కడైన కాని గ్రద్దలు రాబందుల నోటికి చిక్కిన ప్రాణిని రక్షించుటకు వాటిని బెదిరించి, హడల గొట్టి, తరిమివేసే ప్రయత్నం చేసిన వారికి ఉత్తమగతులు కలుగుతాయి.

ఆవులను రక్షించే యత్నంలో ఎవడు పెద్దపులులు, దొంగలు, వేటకు వచ్చిన రాజులు మొదలయిన వారి చేతిలో మరణిస్తాడో వానికి యోగీశ్వరులకు కూడ లభ్యంకాని శ్రీమహావిష్ణువు యొక్క సన్నిధి అవశ్యం చేకూరుతుందని అంటారు. వేయి అశ్వమేధయాగాలు, వంద వాజపేయ యాగాలు చేసినా, ఆ పుణ్యం శరణాగతులను, ఆపదలో చిక్కుకొన్న వారిని రక్షించిన పుణ్యంలో పదహారవ వంతుకు కూడ సాటిరాదు. దీనులు, భయభీతులయిన వారి యెడ ఉపేక్ష చేసిన పాపాత్మునకు కుంభీపాక నరకం తప్పదని పురాణాలు ఘోషిస్తున్నాయి.* నీవా రాబందును తరిమి బాటసారిని రక్షింప లేకపోయావు! సమర్థుడవై యుండి కూడ. అందుచేత నీ నిర్దయ వ్యక్తమవుతున్నది. నీవు రాక్షసుడవై పుట్టుదువుగాక!' అని శపించాడు. అంతట రైతు మహాత్మా! నేను ఇక్కడే ఉన్న మాట నిజమే. కాని నా దృష్టినంతా పంటను రక్షించుకోవడం మీదే కేంద్రీకరించాను. అందుచేత దగ్గరలోనే ఈ సంఘటన జరుగుతున్నా పట్టించుకోలేకపోయాను. దీనుడనయిన నన్ను దయతో అనుగ్రహించండి." అని వేడుకొన్నాడు. "అయితే ఏ పుణ్యాత్ముడు ప్రతిరోజు భగవద్గీత పదకొండవ అధ్యాయాన్ని జపిస్తూ ఉంటాడో, అతడు అభిమంత్రించిన జలం నీ పైన చల్లితే అప్పుడు నీకు శాప విమోచనం జరుగుతుంది." అని ఆయన శాపావసానం అనుగ్రహించి వెళ్ళిపోయాడు. అప్పటి నుండి ఆ రైతు రాక్షసుడయ్యాడు. అందుచేత ద్విజోత్తమ! మీరు దయచేసి పదకొండవ అధ్యాయ పఠనపుణ్యజలాన్ని ఆ రాక్షసుని మీద చల్లండి." అని ప్రార్థించాడు. గ్రామపాలకుడు.

ఆతని ప్రార్థనతో సునందుని హృదయం దయాపరిపూర్ణమయింది.

---

* అశ్వమేధ సహస్రాణి వాజపేయశతాని చ।
శరణాగత సంత్రాణ కలాం నార్హంతి షోడశీమ్॥
దీనస్యోపేక్షణం కృత్వా భీతస్య చ శరీరిణః।
పుణ్యవానపి కాలేన కుంభీపాకే స పచ్యతే॥
[పద్మపురాణం: ఉత్తర ఖండం 181వ అధ్యా. 82, 84 శ్లోకాలు]

ఆయన 'అలాగే' అని చెప్పి రాక్షసుడున్నచోటికి వెళ్ళాడు. వెంటనే విశ్వరూప దర్శన యోగాన్ని జపించి అభిమంత్రిత జలాన్ని రాక్షసునిపై చల్లాడు. రాక్షసుని శాప విమోచనం కలిగింది. వాడు రాక్షస దేహాన్ని వీడి, శంఖచక్రాలు చతుర్భుజాలు కలిగిన దివ్యరూపం ధరించాడు. రాక్షస జన్మలో అతడెంత మంది బాటసారులను చంపాడో వారంతా కూడ. శంఖ చక్రధారులై పునరుజ్జీవనం పొందారు. వారంతా కలసి, ఒక దివ్య విమానాన్ని అధిరోహించి వెళ్ళబోతున్నారు. అప్పుడు గ్రామపాలుడు కంగారు పడుతూ 'అయ్యా! నాకుమారుని సంగతి ఏమి? వీరిలో నాకుమారుడున్నాడా? చూపించండి.' అని అడిగాడు. అప్పుడా దివ్యాత్ముడు 'చూడు, తమాలవృక్షంలా శ్యామలవర్ణం కలిగి, చతుర్భుజాలతో, మణిమాణిక్యముకుటాదులతో, పద్మ'నేత్రుడై, స్త్రీ స్వరూపధారియై చేతిలో కమలాన్ని ధరించి యున్నాడే అతనిని చక్కగా చూడు. దివ్యవిమాన మధిరోహించి, దేవత్వాన్ని పొందిన నీ కొడుకు అడుగో, అతడే,"అని చూపించాడు. ఆ రూపాన్ని చూచిన గ్రామపాలుని ఆనందానికి అవధులు లేవు. అలాగే తన యింటికి తీసుకొని వెళ్ళాలని తలచి, రమ్మన్నాడు. కాని కొడుకు మందహాసం చేసి, తండ్రీ! నీవెన్నోసార్లు నాకు కొడుకుగా జన్మించావు. కాని నేను నీకు కొడుకుగా పుట్టడం ఇదే మొదటిసారి. నా అదృష్టవశాన నేను దైవత్వాన్ని పొందాను. ఈ బ్రాహ్మణోత్తముని అనుగ్రహ ప్రసాదం వల్ల నేను వైకుంఠధామం చేరుకొంటాను. నిశాచరునికి కూడ పదకొండవ అధ్యాయ మాహాత్మ్యం వల్ల చతుర్భుజావతారం ప్రాప్తించింది. ఆ ఫలితముగానే మేమందరం కూడ ఇప్పుడు వైకుంఠానికి పోగలుగుచున్నాము. అందుచేత నీవు కూడ పుణ్యాత్ముడైన ఈ విప్రోత్తముని వలన పదకొండవ అధ్యాయం అభ్యసించి, జపించు నీకు కూడ ఇటువంటి ఉత్తమగతి ప్రాప్తిస్తుంది. తండ్రీ! మానవులకు సాధుపురుష సమాగమం దుర్లభం. కాని నీకు అటువంటి మహాత్ముడు లభించాడు. నీ అభీష్టాన్ని సిద్ధింపజేసుకో, ధనం, భోగం, దానం, యజ్ఞం, తపస్సు, పూర్వకర్మలు

– ఇన్ని మాటలెందుకు? విశ్వరూపసందర్శన యోగాధ్యాయ పఠనం, శ్రవణం చాలును. సర్వశుభాలు లభిస్తాయి. పూర్ణానందమయ స్వరూపుడయిన శ్రీకృష్ణుడు కురుక్షేత్రంలో తన మిత్రుడర్జునునకిచ్చిన అమృతమయ సందేశంలో భాగమే అది. అదియే శ్రీమహావిష్ణువు యొక్క పరమతాత్త్విక రూపం. నీవు దానినే స్మరించు. ఇది మోక్షప్రాప్తికి పరమసాధనం. మానవుడు సంసారభయ విముక్తుడు కావాలంటే, వాని ఆధివ్యాధులు నశించాలంటే, వాని జన్మాంతర దుఃఖాలన్నీ సమూలంగా నశించాలంటే, భగవద్గీత పదకొండవ అధ్యాయం తప్ప మార్గాంతరం లేదు. దానిని అభ్యసించు" అని చెప్పాడు.

అనంతరం వారంతా వైకుంఠధామం చేరుకొన్నారు. గ్రామపాలకుడు సునందు నాశ్రయించి, పదకొండవ అధ్యాయం నేర్చుకొని జపించ సాగాడు. కొంతకాలానికి వారిరువురు కూడ మోక్షం పొంది విష్ణు సన్నిధికి చేరుకొన్నారు.

అందుచేత పార్వతీ! పదకొండవ అధ్యాయం మాహాత్మ్యాన్ని గురించి వివరించే అనేక కథలలోని ఒక కథను మాత్రం నేను వినిపించ గలిగాను. ఇది విన్నంతమాత్రాననే మహాపాతకాలన్నీ నశించి పోతాయని గ్రహించు" అన్నాడు మహేశ్వరుడు.

"ఇది భగవద్గీత ఏకాదశాధ్యాయ మాహాత్మ్యము" – దీనిని విష్ణుమూర్తి లక్ష్మీదేవికినీ, పరమశివుడు పార్వతీదేవికినీ వినిపించిరి.

★ ★ ★

॥ ఓం శ్రీపరమాత్మనే నమః ॥

# అథ ఏకాదశోఽధ్యాయః - విశ్వరూపదర్శనయోగః

అర్జున ఉవాచ

మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మసంజ్ఞితమ్ ।
యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ ॥ 1 ॥

భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశో మయా ।
త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్యమపి చావ్యయమ్ ॥ 2 ॥

ఏవమేతద్యథాత్థ త్వమ్ ఆత్మానం పరమేశ్వర ।
ద్రష్టుమిచ్ఛామి తే రూపమ్ ఐశ్వరం పురుషోత్తమ ॥ 3 ॥

మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో ।
యోగేశ్వర తతో మే త్వం దర్శయాత్మానమవ్యయమ్ ॥ 4 ॥

శ్రీభగవానువాచ

పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః ।
నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ ॥ 5 ॥

పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రానశ్వినౌ మరుతస్తథా ।
బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత ॥ 6 ॥

ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్ ।
మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి ॥ 7 ॥

న తు మాం శక్యసే ద్రష్టుమ్ అనేనైవ స్వచక్షుషా ।
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్ ॥ 8 ॥

సంజయ ఉవాచ

ఏవముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః ।
దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరమ్ ॥ 9 ॥

అనేకవక్త్రనయనమ్ అనేకాద్భుతదర్శనమ్ ।
అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్ ॥ 10 ॥

దివ్యమాల్యాంబరధరం దివ్యగంధానులేపనమ్ ।
సర్వాశ్చర్యమయం దేవమ్ అనంతం విశ్వతోముఖమ్ ॥ 11 ॥

దివి సూర్యసహస్రస్య భవేద్యుగపదుత్థితా ।
యది భాః సదృశీ సా స్యాత్, భాసస్తస్య మహాత్మనః ॥ 12 ॥

తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా ।
అపశ్యద్దేవదేవస్య శరీరే పాండవస్తదా ॥ 13 ॥

తతః స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః ।
ప్రణమ్య శిరసా దేవం కృతాంజలిరభాషత ॥ 14 ॥

అర్జున ఉవాచ

పశ్యామి దేవాంస్తవ దేవ దేహే
సర్వాంస్తథా భూతవిశేషసంఘాన్ ।
బ్రహ్మాణమీశం కమలాసనస్థమ్
ఋషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్ ॥ 15 ॥

అనేకబాహూదరవక్త్రనేత్రం
పశ్యామి త్వాం సర్వతోఽనంతరూపమ్ ।
నాంతం న మధ్యం న పునస్తవాదిం
పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప ॥ 16 ॥

కిరీటినం గదినం చక్రిణం చ
తేజోరాశిం సర్వతో దీప్తిమంతమ్ ।
పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమంతాత్
దీప్తానలార్కద్యుతిమప్రమేయమ్ ॥ 17 ॥

త్వమక్షరం పరమం వేదితవ్యం
త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।
త్వమవ్యయః శాశ్వతధర్మగోప్తా
సనాతనస్త్వం పురుషో మతో మే ॥ 18 ॥

అనాదిమధ్యాంతమనంతవీర్యమ్
అనంతబాహుం శశిసూర్యనేత్రమ్ ।
పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం
స్వతేజసా విశ్వమిదం తపంతమ్ ॥ 19 ॥

ద్యావాపృథివ్యోరిదమంతరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః ।
దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్ ॥ 20 ॥

అమీ హి త్వాం సురసంఘా విశంతి
కేచిద్భీతాః ప్రాఞ్జలయో గృణంతి ।
స్వస్తీత్యుక్త్వా మహర్షిసిద్ధసంఘాః
స్తువన్తి త్వాం స్తుతిభిః పుష్కలాభిః ॥ 21 ॥

రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా
విశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ ।
గంధర్వయక్షాసురసిద్ధసంఘా
వీక్షంతే త్వాం విస్మితాశ్చైవ సర్వే ॥ 22 ॥

రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో బహుబాహూరుపాదమ్ ।
బహూదరం బహుదంష్ట్రాకరాళం
దృష్ట్వా లోకాః ప్రవ్యథితాస్తథాహమ్ ॥ 23 ॥

నభఃస్పృశం దీప్తమనేకవర్ణం
వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్ ।
దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాంతరాత్మా
ధృతిం న విందామి శమం చ విష్ణో ॥ 24 ॥

దంష్ట్రాకరాలాని చ తే ముఖాని
దృష్ట్వైవ కాలానలసన్నిభాని ।
దిశో న జానే న లభే చ శర్మ
ప్రసీద దేవేశ జగన్నివాస ॥ 25 ॥

అమీ చ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాః
సర్వే సహైవావనిపాలసంఘైః ।
భీష్మో ద్రోణః సూతపుత్రస్తథాసౌ
సహాస్మదీయైరపి యోధముఖ్యైః ॥ 26 ॥

వక్త్రాణి తే త్వరమాణా విశంతి
దంష్ట్రాకరాలాని భయానకాని ।
కేచిద్విలగ్నా దశనాంతరేషు
సందృశ్యంతే చూర్ణితైరుత్తమాంగైః ॥ 27 ॥

యథా నదీనాం బహవోఽంబువేగాః
సముద్రమేవాభిముఖా ద్రవంతి ।
తథా తవామీ నరలోకవీరా
విశంతి వక్త్రాణ్యభివిజ్వలంతి ॥ 28 ॥